
www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
15 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:343

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## జార్ఖండ్, బీహార్‌లో కూడా టైంకు జీతాలు పడుతున్నయ్

- తెలంగాణలో నెల దాటి పదిహేను రోజులైనా దిక్కులేవ్
- కాంగ్రెస్ విజయభేరి సభకు లక్షలాదిగా తరలిరావాలి
- తెలంగాణ దేవత సోనియా గాంధీకి ఘనస్వాగతం పలకాలి
- భువనగిరి, ఆలేరులో 40 ఏండ్ల తర్వాత 'హస్తం' జెండా ఎగరేద్దాం
- నల్గొండలో పోటీ చేస్తా..50 వేల మెజారిటీతో గెలుస్తా..
- కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

2



## చంద్రబాబును అన్యాయంగా
# జైలులో పెట్టారు

రాజమండ్రి జైలులో చంద్రబాబుతో జనసేన అధినేత ములాఖత్


పొత్తులపై పవన్ కీలక వ్యాఖ్యలు

జనసేన – టిడిపి కలిసే పోటీ చేస్తాయని ప్రకటన

వైసిపి అరాచకాలకు ముగింపు పలికే సమయం వచ్చింది

హైటెక్ సిటీని నిర్మించిన వ్యక్తి

317 కోట్ల స్కాన్ చేశారంటే ఎవరు నమ్మరు



**జగన్ చేసేవన్నీ రాజ్యాంగ ఉల్లంఘనలే**

**చంద్రబాబును ఈడీ విచారించాలి కాని రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ కేసులో మోపిన వ్యక్తి ఓ ఆర్థిక నేరగాడని.. జగన్ చేసేవన్నీ రాజ్యాంగ ఉల్లంఘనలేనని మండిపడ్డారు.**

**అమరావతి,విశాలభారతి:**

టిడిపి అధినేత నారా చంద్రబాబుపై అక్రమంగా కేసులు పెట్టి, అన్యాయంగా జైలులో పెట్టడం బాధాకరమని అన్నారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. గురువారం రాజమండ్రి జైలులో చంద్రబాబుతో ములాఖత్ అయిన తరువాత పవన్ కళ్యాణ్, బాలకృష్ణ లోకేష్ మీడియాతో మాట్లాడారు.

**చంద్రబాబుకి సంఘీభావం**

చంద్రబాబుకి సంఘీభావం ప్రకటించేందుకే ఇక్కడికి వచ్చామన్నారు. ఇక పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేశారు పవన్ కళ్యాణ్. వచ్చే ఎన్నికలలో జనసేన - టిడిపి కలిసే పోటీ చేస్తాయని ప్రకటించారు. విడివిడిగా పోటీ చేస్తే వైసిపి అరాచకాలను ఎదుర్కోలేమన్నారు.

**దేశానికి బలమైన నాయకుడు కావాలనే**

చంద్రబాబుతో అభిప్రాయ బేధాలు ఉండొచ్చు కానీ ఆయన అనుభవానికి కాదని అన్నారు. అందుకే 2014 ఎన్నికలలో టిడిపి తో కలిసి పోటీ చేస్తామని తెలిపారు. దేశానికి బలమైన నాయకుడు కావాలనే తాను ఆలోచిస్తానని అన్నారు. తాను ఒకసారి నిర్ణయం తీసుకుంటే వెనక్కి వెళ్ళనని స్పష్టం చేశారు పవన్ కళ్యాణ్.

**ఎవరు నమ్మరు**

హైటెక్ సిటీని నిర్మించిన వ్యక్తి 317 కోట్ల స్కాన్ చేశారంటే ఎవరు నమ్మరని అన్నారు. ప్రస్తుతం తాను ఎన్డీఏ లో ఉన్నానని.. 2024 లో ఈ అరాచక పాలన నుంచి బయటపడాలంటే టిడిపి, జనసేన, బిజెపి కలిసి వెళ్లాలని తన కోరిక అన్నారు. బిజెపి దీనిపై పాజిటివ్ నిర్ణయం తీసుకుంటుందని అనుకుంటున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు.



## హస్తంకి ఓటు వేస్తే భారత రాష్ట్ర సమితిని
# సమర్ధించినట్లే

### కిషన్ రెడ్డి నిరాహార దీక్ష విరమణ

నిరుద్యోగుల సమస్యలపై పోరాటం సాగిస్తా

నిమ్మరసం ఇచ్చి దీక్షవిరమింపజేసిన ప్రకాశ్ జావదేకర్

రాష్ట్ర భవిష్యత్ పై మేధావులు ఆలోచించాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

కిషన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం :ప్రకాశ్ జావదేకర్

**కిషన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం**

**నిరుద్యోగుల తరపున పోరాటం చేసేందుకు కిషన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని.. ప్రకాశ్ జావడేకర్ పేర్కొన్నారు. దీక్ష నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు చూపిన తెగువను అభినందించారు. ఇప్పటికే వివిధ సందర్భాల్లో కమలం పార్టీ సత్తా ఏంటో.. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చూపించామని అన్నారు. కిషన్‌రెడ్డి శాంతియుతంగా ధర్నా చేసినా అడ్డుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నించిందని విమర్శించారు. తెలంగాణ యువతను మోసం చేశాననే విషయం కేసీఆర్‌కు తెలుసు కాబట్టే.. భయంతో పోలీసులను పంపించారని మండిపడ్డారు. రాబోయే వంద రోజుల్లో సీఎం అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియజేసే కార్యక్రమాలను కొనసాగిస్తామని ప్రకాశ్ జావదేకర్ వెల్లడించారు**

**- ప్రకాశ్ జావదేకర్**

**హైదరాబాద్,విశాలభారతి:**

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 24 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద దీక్ష మొదలు పెట్టిన కిషన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దీక్ష విరమించారు. పార్టీ జాతీయనేత ప్రకాశ్ జావదేకర్ , కిషన్ రెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నిరాహార దీక్ష విరమించారు. ఆయనకు నిమ్మరసం ఇచ్చి.. ప్రకాశ్ జావదేకర్ దీక్ష విరమింపజేశారు. నిరుద్యోగుల సమస్యలు

..మిగతా |2| లో

# బీఆర్ఎస్‌కు దిమ్మ తిరిగాలి

## కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాలి

ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త తుక్కుగూడ సభలో కనిపించాలి

పార్టీ కార్యకర్తలంతా ఈ నెల 17న బయటకు రావాలి

హైదరాబాద్ విలీన ఘనత కాంగ్రెస్ దే

సోనియా చేతుల మీదుగా 5 గ్యారంటీలు విడుదల

ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు

**హైదరాబాద్,విశాలభారతి:**



రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త తుక్కుగూడ సభలో కనిపించాలని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పార్టీ కార్యకర్తలంతా ఈ నెల 17 ఇంటి గడప దాటి బయటకు రావాలని కోరారు. గురువారం గాంధీభవన్‌లో ఉత్తమ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాల్సిన సమయం వచ్చిందన్నారు. కార్యకర్తలంతా నూతనోత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌కు దిమ్మ తిరిగేలా తుక్కుగూడ సభ సౌండ్ కేసీఆర్‌కు వినిపించాలని పిలుపునిచ్చారు.హైదరాబాద్‌లో మొదటి సారి అధికారికంగా సీడబ్ల్యూసీ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. భారీ బహిరంగ సభపై దేశ నాయకుల ఫోకస్ ఎక్కువగా ఉంటుందన్నారు. నిజాం పరిపాలనతో కూడిన హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత దేశంలో కలిపిన ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందన్నారు. ఈ సెంటిమెంట్‌తోనే ఐదు గ్యారంటీలను సోనియా చేతుల మీదుగా రిలీజ్ చేస్తామన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతో పాటు మల్లిఖార్జున ఖర్గే, 4 రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే వేదిక మీద ఉండే అరుదైన సభకు అందరూ హాజరు కావాలని సూచించారు. నల్గొండ పార్లమెంట్‌లో దేశంలోనే అత్యధిక సభ్యత్వం నమోదు చేయడం సంతోషకరమని ఎంపీ ఉత్తమ్ చెప్పారు. ఈ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకోవాలన్నారు. తాను 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, ఆ రాజకీయ అనుభవంతో 70 సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుందని ఖచ్చితంగా

..మిగతా |2| లో



# నోబెల్స్, గోబెల్స్ మధ్యే పోటీ

పాలమూరు అంటేనే పెండింగ్ ప్రాజెక్టులు అనేలా కాంగ్రెస్ నేతలు మార్చారు

హస్తం నేతల మాటలు మేకపోతు గాంభీర్యమే

బీఆర్ఎస్‌ది టన్నుల, కాంగ్రెస్‌ది తన్నుల సంస్కృతి

వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో మండిపాటు

**ఖమ్మం,విశాలభారతి:**

ఖమ్మం జిల్లా ఆసుపత్రికి అనుసంధానంగా మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాలను వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు నేడు ప్రారంభించారు. జిల్లా పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఖమ్మం చేరుకున్న హరీశ్‌రావుకు బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ముందుగా జిల్లా ప్రభుత్వాసుపత్రికి అనుసంధానంగా మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌ది టన్నుల, కాంగ్రెస్‌ది తన్నుల సంస్కృతి...**

కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 100 సీట్లతో అనుమతి పొందిన ఈ వైద్య కళాశాల కోసం ప్రభుత్వం రూ.166 కోట్లు కేటాయించింది. పాత కలెక్టరేట్ భవనాన్ని వైద్య కళాశాలకు కేటాయించగా.. అదనంగా మరో రూ.ఎనిమిదిన్నర కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన చేపట్టారు. మంత్రి పువ్వాడ, ఎంపీలు నామ, వద్దిరాజు, పార్థసారథి రెడ్డితో కలిసి వైద్య కళాశాలను ప్రారంభించిన

..మిగతా |2| లో



# సిటీలో భారీ వర్షం..

## రోడ్ల పైకీ భారీగా చేరిన నీరు

హైదరాబాద్, విశాలభారతి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో.. తెలంగాణలో అక్కడక్కడ వర్షా లు కురుస్తున్నాయి. గురువారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో, శివారుల్లోనూ భారీ వర్షం కురిసింది.రోడ్లపైకి నీరు భారీగా చేరడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జంట నగరం సికింద్రాబాద్‌లోనూ పలు ప్రాంతాల్లో వాన పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయం అయ్యాయి. విద్యాసంస్థలు, ఆఫీసుల సమయం ముగియడంతో రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.మాదాపూర్, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో కురుస్తున్న వర్షం మణికొండ, గచ్చిబౌలి, కొండాపూర్, హాఫీజ్‌పేట్, చందానగర్‌లో వర్షం. ఫిల్మ్‌నగర్,పంజాగుట్ట, అమీర్‌పేట్, బేగంపేట్, ఎస్ఆర్ నగర్‌లో వర్షం మెహిదీపట్నం, మాసబ్‌ట్యాంక్, నాంపల్లి, ఖైరతాబాద్‌లో వర్షం కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, జేఎన్‌టీయూ, నిజాంపేట్‌లో వర్షం పడింది.



## ఈడీ నోటీసును పట్టించుకోవాల్సిన
# అవసరం లేదు

వివరాలు |2| లో



# హస్తంకి ఓటు వేస్తే భారత రాష్ట్ర సమితిని సమర్థించినట్లే

మొదటిపేజీ తరువాయి

పరిష్కరించాలంటూ 24 గంటల పాటు కిషన్ రెడ్డి నిరాహారదీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కువద్ద దీక్ష మొదలు పెట్టిన కిషన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విరమించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్‌పై మేధావులు ఒక్కసారి ఆలోచించాలని కిషన్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన దుర్మార్గాలను మరిచిపోవద్దని గుర్తు చేశారు. కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తే నిజాం పాలన వస్తుందని అన్నారు. హస్తం పార్టీకి ఓటు వేస్తే భారత్ రాష్ట్ర సమితిని సమర్థించినట్లే అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత కాంగ్రెస్‌తో వెళ్తామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని కిషన్‌రెడ్డి తెలిపారు.

**కేసీఆర్ గురువు అసదుద్దీన్ ఒవైసీ.**

కేసీఆర్ గురువు అసదుద్దీన్ ఒవైసీ అని ... కేసీఆర్‌కు ఓటేస్తే ఆయన ఎంఐఎం కోసం పని చేస్తారని.. నిజాం పాలనను తెస్తారని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ సమాజం మేలుకోవాలని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే కచ్చితంగా ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం కోసం పోరాడిన సంఘాలన్నింటిని ముఖ్యమంత్రి నిర్వీర్యం చేశారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఉద్యోగాలను భర్తీ చేసే టీఎస్‌పీఎస్సీలోనే ఖాళీలు ఉన్నాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఉద్యమ సమయంలో పోలీసులు ఇదే తీరుగా వ్యవహరించి ఉంటే కేసీఆర్ కుటుంబసభ్యులు పారిపోయేవారని విమర్శించారు. ఉద్యమ సమయంలో తాను రాజీనామా చేయలేదంటూ కేటీఆర్ చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. అప్పుడు కేసీఆర్ ఏనాడైనా రోడ్డెక్కారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే గూటి పక్షులని కిషన్‌రెడ్డి ఆరోపించారు. "తెలంగాణ సమాజమా మేలుకో. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌ను సమర్థించినట్లే. అసెంబ్లీ ఎన్నికల తరువాత కాంగ్రెస్‌తో వెళ్తామని బీఆర్ఎస్ నేతలు చెప్పారు. కేసీఆర్ గురువు అసదుద్దీన్ ఒవైసీ. కేసీఆర్‌కు ఓటేస్తే ఎంఐఎం కోసం పనిచేస్తారు. అధికారంలోకి వస్తే కచ్చితంగా ఉద్యోగాలు భర్తీ చేస్తాం." అని కిషన్‌రెడ్డి అన్నారు.

## ఈడీ నోటీసును పట్టించుకోవాల్సిన అవసరం లేదు

- రాజకీయ కక్షసాధింపులో భాగంగా వచ్చిన నోటీసులు
- లీగల్ టీమ్ సలహా ప్రకారం ముందుకెళ్తాం
- ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్,విశాలభారతి:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ నోటీసులపై భారాస ఎమ్మెల్సీ కవిత స్పందించారు. నిజామాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈడీ నోటీసులను పట్టించుకోవాల్సిన అవసరంలేదని కొట్టిపారేశారు.' నాకు మోదీ నోటీసు వచ్చింది. రాజకీయ కక్షసాధింపులో భాగంగా వచ్చిన నోటీసు అది. నోటీసును పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. నోటీసును పార్టీ లీగల్ టీమ్‌కు ఇచ్చాం. లీగల్ టీమ్ సలహా ప్రకారం ముందుకెళ్తాం. ఇది ఏడాది కాలంగా కొనసాగుతూనే ఉంది. టీవీ సీరియల్‌లా దీన్ని కొనసాగిస్తున్నారు. ఎన్నికలు వచ్చాయి.. మళ్లీ ఒక ఎపిసోడ్ రిలీజ్ చేస్తున్నారు. నోటీసును సీరియస్‌గా తీసుకోవద్దు. ఈ విచారణ ఎంతకాలం కొనసాగుతుందో తెలియదు. గతంలో 2జీ విచారణ కూడా చాలా కాలం సాగింది. తెలంగాణ ప్రజలు కూడా దీన్ని సీరియస్‌గా తీసుకోరు' అని కవిత అన్నారు. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవితకు తాజాగా మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. శుక్రవారం విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో దినేశ్ అరోరా, అరుణ్ రామచంద్రన్ పిళ్లై, శరత్‌చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాసరెడ్డి, మాగుంట రాఘవ తదితర నిందితులు ఇప్పటికే అప్రూవర్లుగా మారారు. ఈ కేసులో మార్చి 16, 20, 21 తేదీల్లో దిల్లీలో కవిత విచారించిన ఈడీ తాజాగా మరోసారి నోటీసులు జారీ చేసింది.

## నోబెల్స్, గోబెల్స్ మధ్యే పోటీ

మొదటిపేజీ తరువాయి

హరీశ్‌రావు.. మెడికల్ కాలేజీలోని సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో సిల్వర్ జూబ్లీ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమత వైద్య కళాశాలలో సిల్వర్ జూబ్లీ బ్లాక్‌ను మంత్రి ప్రారంభించారు. మమత వైద్య సంస్థల వ్యవస్థాపకులు పువ్వాడ నాగేశ్వరరావు 85వ జన్మదిన వేడుకలకు హాజరైన మంత్రి.. హాస్పిటల్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడిన మంత్రి హరీశ్‌రావు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పాలమూరు ప్రాజెక్టు అంటేనే పెండింగ్ ప్రాజెక్టులు అనేలా కాంగ్రెస్ నేతలు మార్చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. అధికారంలోకి వస్తామన్న హస్తం నేతల మాటలు మేకపోతు గాంభీర్యమేనని ఎద్దేవా చేసిన ఆయన.. బీఆర్ఎస్‌ది టన్నుల సంస్కృతి అయితే... కాంగ్రెస్‌ది తన్నుల సంస్కృతి అని ఎద్దేవా చేశారు.

**నోబెల్‌స్‌కు, గోబెల్‌స్‌కు మధ్య పోరాటం...**

ప్రజలకు అవసరమైన పనులనే బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తోందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. పని చేసే ప్రభుత్వాలనే ప్రజలు మళ్లీ మళ్లీ కోరుకుంటారని తెలిపారు. ఈ క్రమంలోనే వచ్చే ఎన్నికల్లో నోబెల్‌స్‌కు, గోబెల్‌స్‌కు మధ్య పోరాటం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న చర్యల వల్ల రాష్ట్రంలోని ఎంబీబీఎస్ సీట్లన్నీ రాష్ట్ర విద్యార్థులకే వస్తున్నాయన్న ఆయన.. అతి తక్కువ ఫీజుకే పేద విద్యార్థులు వైద్య విద్యను పూర్తి చేసుకుంటారని అన్నారు. ధాన్యం, వైద్యుల ఉత్పత్తిలో ఇప్పుడు తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందని వివరించారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో నిలుస్తోందన్న మంత్రి.. ఇప్పుడు ఏ కాలంలో చూసినా కాలువల్లో నీరు పారుతోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుసంధానంగా ఖమ్మం గ్రామీణ మండలం మద్దులపల్లిలో ఏర్పాటు చేసే నర్సింగ్ కళాశాలకు హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభకు హాజరైన మంత్రి.. ఖమ్మంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్న తీరుపై మండిపడ్డారు. డబ్బులతో జనం హృదయాన్ని గెలవలేరని హరీశ్‌రావు హితవు పలికారు.

## బీఆర్ఎస్‌కు దిమ్మ తిరిగాలి

మొదటిపేజీ తరువాయి

చెబుతున్నానని వెల్లడించారు.

**కేసీఆర్ పాలనకు చివరి రోజులు :ఏఐసీసీ ఇంచార్జీ థాక్రే**

కేసీఆర్ పాలనకు చివరి రోజులు వచ్చాయన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఇక సీడబ్ల్యూసీ మీటింగ్‌కు వివిధ రాష్ట్రాల నుంచి కీలకమైన కాంగ్రెస్ నేతలంతా హైదరాబాద్‌కు వస్తున్నారన్నారు. ఈనెల 17 సాయంత్రం తుక్కుగూడ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.

# జార్ఖండ్, బీహార్‌లో కూడా టైంకు జీతాలు పడుతున్నయ్

- తెలంగాణలో నెల దాటి పదిహేను రోజులైనా దిక్కులేవ్
- కాంగ్రెస్ విజయభేరి సభకు లక్షలాదిగా తరలిరావాలి
- తెలంగాణ దేవత సోనియా గాంధీకి ఘనస్వాగతం పలకాలి
- భువనగిరి, ఆలేరులో 40 ఏండ్ల తర్వాత 'హస్తం' జెండా ఎగరేద్దాం
- నల్గొండలో పోటీ చేస్తా..50 వేల మెజారిటీతో గెలుస్తా..
- కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

సెప్టెంబర్ 14 తారీఖు వచ్చినా బంగారు తెలంగాణలో ఉద్యోగులకు ఆగస్టు నెల జీతాలు ఇంకా 20 జిల్లాల్లో పడలేదని, ఝార్ఖండ్, బీహార్ లో కూడా సమయానికి జీతాలు పడుతున్నాయని కాంగ్రెస్ స్టార్‌క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్లో వెంకట్ రెడ్డి ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ తెలంగాణ కలను సాకారం చేసిన దేవత సోనియాగాంధీ "సెప్టెంబర్ 17న తుక్కుగూడలో నిర్వహించే 'కాంగ్రెస్‌విజయభేరి' భారీ బహిరంగ సభకు హాజరవుతారని చెప్పారు. భువనగిరి నియోజక వర్గం నుంచి భారీ సంఖ్యలో తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. మీటింగ్‌కు వచ్చేందుకు మహిళలు, వృద్ధులు, వాహనాలు పెట్టాలని అడుగుతున్నారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీలకు అతీతంగా ఉద్యమకారులంతా తరలి వచ్చి సోనియా గాంధీ స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. తాను నల్లగొండ నుంచి పోటీ చేసేది ఖాయమని, ఇక్కడ యాభై వేలతో గెలిపించేది పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ కొంగర కలాన్ లో సభ పెట్టి రూ.500 కోట్లు ఖర్చు పెడితే 4 లక్షల మంది రాలేదని. 17న సోనియా సభకు 10 లక్షల మంది కంటే ఎక్కువే వస్తారని వెంకట్‌రెడ్డి అన్నారు.

ఎన్నికలు రావడంతో దళిత బంధు లాంటి పథకాలు తీసుకువస్తున్నారని, 'తెలంగాణ పౌరుషం కావాలా? బానిసత్వం కావాలా' అని కేటీఆర్‌మాట్లాడుతున్నారన్నారు. ఎవరికీ అపాయింట్ మెంట్ ఇవ్వని కేటీఆర్ పనికి రాని మాటలు మాట్లాడుతున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. సోనియా తెలంగాణ ఇవ్వకపోతే ఎప్పటికీ రాకపోయి ఉండేదని, కుటుంబ సభ్యులతో కలిసి సీఎం కేసీఆర్ సోనియా గాంధీని కలవలేదా? అని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డుతో రైతుల భూములు గుంజుకున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. అవినీతి పాలనలో మగ్గిపోతున్న నాలుగు కోట్ల మందిని రక్షించేందుకు కాంగ్రెస్‌ప్రభుత్వం రావాలని కోమటిరెడ్డి అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ఎలాంటి పథకాలు అమలు చేస్తుందో.. తెలంగాణలో కూడా అలాంటి పథకాలే అమలు చేస్తామన్నారు. నాటి కాంగ్రెస్‌పాలనలోనే లక్షల సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు కట్టామని కోమటిరెడ్డి గుర్తుచేశారు. బీఆర్ఎస్‌ప్రభుత్వం రాష్ట్రంలో 3 లక్షల ఇండ్లు కట్టామని చెబుతున్నారని, అవి వాళ్ల కార్యకర్తలకే సరిపోయాయన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని ఫిక్స్‌అయ్యారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారం మనదే అని క్యాడర్‌కు వెంకట్‌రెడ్డి ధీమా కల్పించారు. బీఆర్ఎస్‌ఎన్నికల స్టంట్‌లో భాగంగా పాలమూరు ప్రాజెక్టు పేరుతో 23 మోటార్లకు ఒక్క మోటార్ నేడు ప్రారంభిస్తున్నారన్నారు. ఉద్యోగ నియామక నోటిఫికేషన్ లు రద్దు చేసి, మద్యం టెండర్ లు సక్సెస్‌చేశారని మండిపడ్డారు. ప్రభుత్వానికి భూములను అమ్మేయగా వచ్చిన ఆదాయమే ముఖ్యమా? అని కోమటిరెడ్డి మండిపడ్డారు. మళ్లీ బీఆర్ఎస్‌పాలన వస్తే ప్రజలు అడుక్కుతినే పరిస్థితి వస్తుందని మండిపడ్డారు. ఏపీలో పార్టీ నష్టపోయినా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. భువనగిరి పట్టణంలో అంబేద్కర్ భవన్ కి రూ.5 కోట్లు ఇవ్వలేరా? పట్టణంలో ప్రజల ఆస్తులు కూల్చి నష్టపరిహారం మర్చిపోయారన్నారు. 'ఈ మూడు నెలలు కష్టపడి పని చేద్దాం. సమావేశం విజయవంతం చేద్దాం. 40 ఏళ్ల తరువాత భువనగిరి కోటపై, ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జండా ఎగరవేద్దాం అని పిలుపునిచ్చారు.

అంతకు ముందు యాదాద్రి జిల్లాలోని వలిగొండ మండలం నాగారం గ్రామంలో వ్యవసాయన పనులు చేస్తుండగా కరెంట్‌తీగ తెగిపడి చనిపోయిన రైతు దంపతులు బండ అంజయ్య, జంగమ్మ అంత్యక్రియలలో కోమటిరెడ్డి పాల్గొన్నారు. ఆ కుటుంబానికి రూ. 1 లక్ష ఆర్థిక సాయమందించారు. భవిష్యత్‌లో వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ఈ శ్రీనాథ్‌ను వెంటనే అరెస్ట్‌చేయాలని డిమాండ్‌చేశారు. రైతు దంపతులకు ఒక్కొక్కరికి రూ. 6 లక్షల చొప్పున 24 గంటల్లో పరిహారం ప్రకటించాలని కోరారు.

### పార్టీలో ఎలాంటి చేరికలుండవ్

కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి చేరికలు ఉండవని కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వలసలు ఉండబోతున్నాయా? అని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు వెంకట్‌రెడ్డి షాకింగ్ సమాధానం ఇచ్చారు. 'వలసలు లేవు.. ఏమీ లేవు. ఇప్పటికే మా పార్టీ ఫుల్ అయిపోయింది. కారు పార్టీ ఖాళీగా ఉంది. పనికిరాని వాళ్లు అందరనీ అందులోకి వెళ్లమను. ఆ కారులో అందరూ పనికిమాలిన వారు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న వాళ్లకే టికెట్లు ఎలా ఇవ్వాలో అర్థం కావట్లేదు. కొందరికి ఎమ్మెల్సీ, కొందరికి రాజ్యసభ, కొందరికి జడ్పీ చైర్మన్లు, కొందరికి ఎమ్మెల్యేలు ఇస్తాము. ఇక ఒక్కరిని కూడా చేర్చుకోము. దొంగలను అసలే చేర్చుకోం' అని స్పందించారు. ప్రస్తుతం కోమటిరెడ్డి వ్యాఖ్యలు నెట్టింట, జిల్లాలో తీవ్ర చర్చనీయాశంగా మారాయి.



## మాజీ మంత్రి దామోదర్ రెడ్డిని కలిసిన పిడమర్తి రవి

**హైదరాబాద్, విశాలభారతి:** హైదరాబాదులోని మాజీ మంత్రి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు ఆర్ దామోదర్ రెడ్డిని గురువారం ఆయన నివాసంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు పెడమర్తి రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్ దామోదర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు పురస్కరించుకొని పిడమర్తి రవి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ దామోదర్ రెడ్డి రాజకీయంగా ఉన్నంత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేసే ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## పెట్టుబడులకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్

- జీనోమ్ వ్యాలీలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కేటీఆర్,ఎర్రబెల్లి

**మేడ్చల్,విశాలభారతి:** మండలంలోని తుర్కపల్లి గ్రామంలో జీనోమ్ వ్యాలీలో పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుకునేందుకు హైదరాబాద్ నగరం కేరాఫ్ అడ్రస్ గా మారుతుందని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, కల్వకుంట్ల తారక రామారావులు అన్నారు. గురువారం శామీర్ పేట్ మండలం తుర్కపల్లిలోని జీనోమ్ వ్యాలీలో కెమో ఇండియా ఫార్ములేషన్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్‌లో తొలి సారిగా ఒలిగో న్యూక్లియోటైడ్స్ క్యాన్సర్ చికిత్స మందుల కేంద్రాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం సింజీన్ ఇంటెల్ రీసెర్చ్ లాబొరేటరీ విస్తరణ కోసం 17 ఎకరాల భూమి కొనుగోలు చేశారు కంపెనీ అభివృద్ధి చేయడానికి ₹788 కోట్ల రూపాయల వరకు పెట్టుబడి పెట్టుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సెంజిన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ 2020 లో స్థాపించడం జరిగింది అప్పట్లో 900మంది సైంటిస్టులు ఉండేది ఇప్పుడు 1000 మందికి ఉద్యోగాల కల్పనతో సహా జనం వారిని విస్తరించేందుకు 17 ఎకరాల భూమికి శంకుస్థాపన లో పాల్గొన్న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కంపెనీ పెట్టెందుకు ముందుకు వచ్చిన ప్రతినిధులను మంత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సింజీన్ ఇంటర్నేషన్ల్ లిమిటెడ్ ఛైర్ పర్సన్ కిరణ్ మజుందార్ షా, తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖల ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, తెలంగాణ, ఇండస్ట్రీయల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, తెలంగాణ లైఫ్ సైన్సెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శక్తి నాగప్పన్, సింజీన్ ఇంటర్నేషనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేష్ భల్లత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనపై ఛార్జిషీట్లు

- జనాల్లోకి బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల అసమర్ధ పాలన
- బీఆర్ఎస్ అభ్యర్థులపై మినీ, స్టేట్ లెవెల్లో ఓవరల్ ఛార్జ్ షీట్లు
- కాంగ్రెస్ పార్టీ ఛార్జ్ షీట్ కమిటీ చైర్మన్ సంపత్ కుమార్



**హైదరాబాద్,విశాలభారతి:** బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల అసమర్థ పాలనను జనాల్లోకి తీసుకువెళ్లి కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలకోడతామని కాంగ్రెస్ పార్టీ ఛార్జ్ షీట్ కమిటీ చైర్మన్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల వారీగా అభ్యర్థులపై మినీ, స్టేట్ కు ఓవరల్ ఛార్జ్ షీట్లను వేస్తామన్నారు. బోయిన్ పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్లో విడుదల చేసిన ఛార్జ్ షీట్ తో పాటు ఇతర అంశాలను కూడా ఇప్పటికే చర్చించామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ హామీల్లో అమలు కాని అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తామన్నారు. కాంగ్రెస్ మానిఫెస్టో ద్వారా ఇచ్చిన హామీల కన్నా ..బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలనే జనాల్లోకి ఎక్కువగా తీసుకువెళ్తామన్నారు.

**ప్రభుత్వ వైఫల్యాలు ప్రతి ఇంటికి: చామల కిరణ్ కుమార్ రెడ్డి**

'తిరగబడుదాం తరిమికొడదాం' లో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను పోస్టు కార్డు ద్వారా ప్రతి ఇంటికి చేరవేస్తామన్నారు ఛార్జ్ షీట్ కమిటీ కన్వీనర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఒక్కో కీలక నాయకుడు 5 నియోజక వర్గాల్లో బాధ్యతలు తీసుకొని ప్రచారం చేసేలా ప్రణాళికను సిద్ధం చేశామన్నారు.

## ఎన్నికలయ్యాక కార్మికులను రోడ్డున పడేయాలనుకున్నారు

- ప్రక్రియను ప్రారంభించాలి
- బిల్లును గవర్నర్ ఆమోదించడం హర్షణీయం
- బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్



**హైదరాబాద్,విశాలభారతి:** రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తాజాగా ఆర్టీసీ విలీన బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీనిపై బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్ స్పందించారు. తక్షణమే ఆర్టీసీ కార్మికుల విలీన ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల విలీన బిల్లును గవర్నర్ తమిళిసై ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్మికులకు ఇబ్బంది రాకూడదనే బిల్లును గవర్నర్ అధ్యయనం చేశారని సంజయ్ పేర్కొన్నారు. కేసీఆర్ సర్కార్ ఓట్లు కోసమే తూతూ మంత్రంగా ఆర్టీసీ బిల్లును రూపొందించారని మండిపడ్డారు. ఎన్నికలు అయ్యాక కార్మికులను రోడ్డున పడేయాలని అనుకున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుట్రను అడ్డుకుని బిల్లులోని లోపాలను గవర్నర్ సరిదిద్దారని తెలిపారు.

గవర్నర్ తమిళిసై టీఎస్‌ఆర్టీసీ బిల్లుకు ఆమోదం తెలుపడాన్ని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి స్వాగతించారు. ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించి.. విలీన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆయన కోరారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ వాడుకున్న ఆర్టీసీ కార్మికుల సీసీఎస్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు, పీఎఫ్ నిధులు తక్షణమే విడుదల చేసి వేతన సవరణ చేయాలని పేర్కొన్నారు. కార్మికుల పని భారం తగ్గించాలని అన్నారు. ఆర్టీసీ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు.



## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే 'చిరుమర్తి'

**నకిరేకల్, విశాల భారతి:** ఇటీవలే విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ వచ్చిన మంత్రి కెటిఆర్ ని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రగతి భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించిన సందర్భంగా మంత్రి కెటిఆర్ కి ఆయన ధన్యావాదాలు తెలిపారు.

# బండి సంజయ్ కి స్వాగతం పలికిన యువత

**గజమల వేసి సన్మానం చేసిన బిజెపి నాయకులు**



**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని ఆకునూరు గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, ఈజీఎస్ రోడ్డు వివేకనంద, చత్రపతి శివాజీ విగ్రహాల ఆవిష్కరణకు వస్తున్న సందర్భంలో మండలంలోని సోమరం సర్దార్ సర్వాయి పాపన్న చౌరస్తా వద్ద యువకులు, బిజెపి నాయకులు, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కు స్వాగతం పలికి గజమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనపురెడ్డి, సురేందర్ రెడ్డి, చిక్కుల కిరణ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పెరమాండ్ల భరద్వాజ, దంచనాల శ్రీనివాస్, రఘువరన్, ఆనంద్, అగస్త్య మణికంఠ, శివ, నాని, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పొలాల అమావాస్య శుభాకాంక్షలు

**విశాల భారతి, నారాయణఖేడ్:** రైతులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పొలాల అమావాస్య వేడుకల్లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప పాల్గొన్నారు. నాగిల్ గిద్ద మండలంలోని ఎనక్ పల్లి, కరస్ గుత్తి తండాల్లో పర్యటించిన సంగప్ప.. పాడి పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు పుష్కలంగా పండి, రైతులు సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, సీనియర్ నాయకులు సాయిరాం, సంజు పాటిల్, దిగంబర్, పట్నం మాణిక్,సతీష్, సాయి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## 'అక్రమ అరెస్టులతో విద్యార్థి పోరాటాలు ఆపలేరు'

**తిరుమలయపాలెం, విశాల భారతి:** ఆరోగ్య శాఖ మంత్రి ఖమ్మం జిల్లాలో పర్యటన సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గురువారం వామపక్షాల విద్యార్థి సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. మస్తాన్ అన్నారు. మండలం విద్యార్థి నాయకులు రాయండ్ల గురుమూర్తి, గోకినపల్లి శ్రీకాంత్, గురువారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. వారిని తక్షణమే విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. మస్తాన్ అన్నారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5,135 కోట్ల రూపాయల స్కాలర్షిప్ మరియు ఫీ రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ఖమ్మం జిల్లాకు మంజూరు అయిన మెడికల్ కళాశాల భవనాన్ని నూతనంగా నిర్మించాలి, భద్రత ప్రమాణాలు పాటించాలి, పాత కలెక్టరేట్ భవనం నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలి. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలకు మరియు కళాశాలలకు నూతన భవనాలు మంజూరు చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ మరియు లెక్చరర్ పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి, ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం, మరియు జిఎన్ఎమ్, పోస్టులను భర్తీ చేయాలని వారు అన్నారు.



## సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కొండ గణేష్ కు ఎమ్మెల్యే ఆశీర్వాదం

**సైదాపూర్, విశాల భారతి:** సైదాపూర్ సర్పంచ్ల ఫోరం మండలాధ్యక్షునీగా వెన్కేపల్లి సర్పంచ్ కొండ గణేష్ ఎన్నిక సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అరవింద సతీష్ కుమార్ కొండ గణేష్ ను శాలువతొ సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అబ్బిడి పద్మ రవీందర్ రెడ్డి, కొత్త రాజిరెడ్డి, బత్తుల కొమురయ్య, పాపయ్య, రేగుల సుమలత అశోక్, తొంట కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శాలిగౌరారం, విశాల భారతి:** శాలిగౌరారం మండల కేంద్రంలో పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి మాజీ మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయంగా ఉన్నంత పదవులు చేపట్టడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఆయన సేవలు చేసే విధంగా ఆయురారోగ్యాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారం వేణుగోపాల్ రెడ్డి,గురజాల ఎంపీటీసీ నక్క శంకరమ్మ మల్లేష్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పాకాల సతీష్,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పెరుమండ్ల నరేష్,మండల నాయకులు రంగు వీరయ్య, ఎన్ ఎస్ యుఐ మండల అధ్యక్షుడు లోడింగి మహేష్, ఉపాధ్యక్షుడు కట్లకుంట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## తుక్కుగూడాలో జరగనున్న కాంగ్రెస్ విజయభేరిను విజయవంతం చేద్దాం

**పీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షేట్కార్**

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మున్సిపల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షేట్కార్ మాట్లాడుతూ.. ఈ నెల 17న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తుక్కుగూడాలో నిర్వహించబోయే విజయభేరి సభను విజయవంతం చేయాలని తెలిపారు. హైదరాబాద్ గడ్డపై తొలిసారి పది లక్షల మందితో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహింస్తునట్లు తెలిపారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, దేశం నలుమూలల నుండి వివిధ రాష్టాల ముఖ్యమంత్రులు, సిడబ్ల్యుసి సభ్యులు, వస్తారు అన్ని తెలిపారు. మేనిఫెస్టోతో కూడిన గ్యారంటీ కార్డ్ ప్రతి ఇంటికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సభకు నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

## వర్షపు నీరు తగాదాల్లో వృద్ధుడిపై గొడ్డలితో దాడి

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** వర్షపు నీరు పోకుండా వేసిన అడ్డుకట్టనీ తీస్తున్నారనే నేపథ్యంతో వృద్ధునిపై గొడ్డలితో తీవ్రంగా దాడి చేసి గాయపరచిన సంఘటన తిరుమలాయపాలెం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి, తండా గ్రామపంచాయతీ పరిధిలోని జండాల తండా, గ్రామానికి చెందిన మూడ్ భారతీయ, 65 సంవత్సరాల వృద్ధుడు తన వ్యవసాయ భూమి ఆవరణంలో వర్షం వచ్చినప్పుడు ఆ వర్షపు నీరు తన భూమి మీదుగా అవతల వైపు పోయే విధంగా గతంలో మోరి ఉండేది ఆ మోరీని లక్ష్మీదేవి పల్లి, గ్రామానికి చెందిన మూడ్ లింగ, తండ్రి పేరు బావ్ సింగ్, అనే వ్యక్తి సిమెంట్ కాంక్రీట్ తో ఆ మోరిని పూడ్చి వర్షపు నీరు పోకుండా అడ్డుకట్ట వేశారనీ. దానిని బాధితుడు భారతీయ, తొలగించారని కక్ష పెంచుకున్న నిందితుడు లింగ, బుధవారం సుమారు సాయంత్రం 5:30 ప్రాంతంలో బాధితుడు భారతీయ, మూడ్ సిరికలు, అనే వ్యక్తి ఇంటి దగ్గర కూర్చొని మాట్లాడుతున్న సమయంలో నిందితుడు లింగ,గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచగా నిందితులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు.



## వర్గీకరణ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తాం

**మోతె , విశాల భారతి:** వర్గీకరణ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని యం అర్ పి యస్ మండల కన్వీనర్ జిల్లపల్లి లెనిన్ కో కన్వీనర్ బొర్రా మధు సుదన్ లు అన్నారు గురువారం మండల కేంద్రంలోని తహశీల్దర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ. సుమారు గా ఇరవై తొమ్మిది సంవత్సరాలు గా యాభై తొమ్మిది ఉప కులాల ఆత్మ గౌరవ సమస్యని కేంద్ర ప్రభుత్వం అధీనం లో ఉన్న ఏ బి సి డి వర్గీకరణ ను ఈ పార్ల మెంట్ సమావేశంలో సాధించే దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు ఈ నెల పద్దెనిమిది నుంచి ఇరవై రెండు వరకు జరిగే సమావేశం లో మాదిగలకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమం గౌడ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్ గౌడ్, మద్దతు ప్రకటించగా మోతె గ్రామ ఉప సర్పంచ్ దోసపాటి రాములు, దారమళ్ళ వెంకన్న, డి రాము, జి నరేందర్, డి బబ్లూ జి పవన్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపీలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తాం

**ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు హామీ**

**భద్రాచలం, విశాల భారతి:** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న ఆర్ఎంపి వైద్యుల ముఖ్య నాయకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని మర్యాదగాపూర్వకంగా గ్రామీణ వైద్యులు గడ్డం సుధాకర్ రావు వారి మిత్ర బృందం కలవడం జరిగింది ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు తమ సమస్యలను డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించి ఆర్ఎంపీల ను ఉద్దేశించి మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గ్రామీణ వైద్యులు అనేక ఎండ్ల నుంచి మీ సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఆయన అన్నారు వైద్యం లేని మారుమూల గ్రామాల్లో కాలినడకన సైకిల్ వేసుకొని మరియు వైద్యం ప్రజలకు అందించారని ఎంబిబిఎస్ ఆపై చదివిన డాక్టర్ల వద్ద ఐదు నుంచి పది సంవత్సరాలు వైద్యం నేర్చుకుని గ్రామాలలో అనేక కష్టాలు పడుతూ ప్రజల్లో ఒకరిగా మమేకమై వైద్యం చేశారనికొని ఆడారు అలాగే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మీ సేవలు గుర్తించి పారా మెడికోల్ గా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి నిర్వహించారని ప్రభుత్వ 104 వాహనాల్లో గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామనిచెప్పి శిక్షణ తరగతులు ఇచ్చారని అనంతరం ఆయన హఠాత్ మరణం ఆర్ఎంపీల శిక్షణ తరగతులు వాయిదా పడ్డాయని మరల వాటిని పునరుద్ధరించేందుకు కృషి చ్చేస్తానని భద్రాచలం ఏజెన్సీలోనా హయాంలో శిక్షణ తరగతులు ఇప్పించి మీకు ప్రాథమిక వైద్యం చేసే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. భద్రాచలం రానున్న హరీష్ రావు దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్తానని మీ సేవలను వివరిస్తానని శిక్షణ తరగతులు ఇచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు కాపుల జయ రావు పూసా సాయి గడిదేసి నాగేశ్వరరావు రహీం అనంత్ వెంకట్ శంకర్రావు శ్రీను నాగేశ్వరరావు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభను సక్సెస్ చేయాలి



**చౌటుప్పల్ టౌన్, విశాలభారతి:** ఈ నెల 17న హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా విజయభేరి సభను విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి కొత్త వెంకటేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సభకు జిల్లా నుంచి పెద్దఎత్తున ప్రజలను తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కొసం అధిష్టానం చర్యలు తీసుకుంటుందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.




## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అక్రమ అరెస్ట్‌పై నిరసన

**చౌటుప్పల్ టౌన్, విశాల భారతి:** తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, జి కిషన్ రెడ్డి 24 గంటల నిరసన దీక్ష చేపట్టగా ప్రభుత్వం ఆయనను అక్రమంగా అరెస్టు చేసింది. అక్రమ అరెస్టును ఖండిస్తూ చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్ గారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కెసిఆర్ ప్రభుత్వ దిష్టిబొమ్మను ఊరేగించి తదనంతరం దహనం చేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులకు అట్టడుగు వర్గాలకు మేధావులను విద్యావంతులను కార్పొరేషన్ ఉద్యోగులను కళాకారులను ఇలా అనేక వర్గాల వర్గాలను తీవ్ర అన్యాయం చేస్తున్నందనీ బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తదనంతరం వీరందరికీ న్యాయం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రుద్రారపు సత్తయ్య దూడల బిక్షం గౌడ్ రమణగొని శంకర్ దాసోజు బిక్షమాచారి గుజ్జల సురేందర్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు భక్తుల జంగయ్య గౌడ్ ఉడుగు యాదయ్య గౌడ్ దిండు భాస్కర్ ఉబ్బు బిక్షపతి పబ్బు వంశి ఎర్ర గణేష్ బండారు మహేందర్ బుడ్డ సురేష్ లగ్గోని పాండు బాతరాజు లింగస్వామి బాతురాజు గణేష్ చింతపల్లి వినయ్ రెడ్డి మందుల బీరప్ప సంధర్ ల కిరణ్, పబ్బతి శేఖర్ యాట అత్తయ్య పాల్గొన్నారు.

## పత్తి, వరి పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని సోమారం గ్రామంలో గురువారం బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ మేనేజర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ప్రత్యేకమైన మూడు పురుగు మందుల శక్తి కలిగిన, అత్యంత ప్రభావంతమైన టర్నరీ సూత్రీకరణ పత్తి చేనుపై పిచికారి చేయడం వలన అన్ని రసం పీల్చే పురుగులు, నశించిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిమల సుశీల తిరుపతి గౌడ్, డీజీఎం తిరుపతి గౌడ్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పైడముల తిరుపతి గౌడ్, వార్డు సభ్యులు పెరుమాండ్ల రమాదేవి, రైతులు శారద, రామస్వామి, సదానందం, కుమారస్వామి, వీరగోని (గంజి) మొగిలి ఐలయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఘనంగా హిందీ భాషా దినోత్సవపు వేడుకలు.

**నంద్యాల,విశాలభారతి:** స్థానిక నంద్యాల జిల్లాలోని పార్క్ రోడ్ సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో గురువారం హిందీ భాషా దినోత్సవపు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ యం.జి.వి.రవీంద్రనాథ్ , ప్రిన్సిపల్ శ్రీ మతి మాధవీలత మరియు ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి(హిందీ పండిట్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ హిందీ భాషా దినోత్సవంను ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14 న జరుపుకుంటారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాషా ఆనాడు దోహదపడినందున గాంధీజీ స్పూర్తితో 1949 సెప్టెంబర్ 14వ రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్ లో హిందీని కేంద్రప్రభుత్వం అధికారభాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఈ రోజున హిందీ భాషా దినోత్సవమును జరుపుకుంటారుని తెలిపారు. ఈ కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్ యం.జి.వి.రవీంద్రనాథ్ సార్ ప్రిన్సిపల్ మాధవీలత మేడమ్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులందరు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# గౌరవ వేతనం పేరుతో వెట్టి చాకిరి చేయిస్తున్నరు

- మీ బెదిరింపులకు భయపడేది లేదు
- సీఐటీయూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వర్లు

**పాలేరు, విశాల భారతి :** అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ పరం చేయకుండా సమ్మెను విరమించాలని అధికారులు బెదిరింపులకు పాల్పడటం హేయమైన చర్య అని సీఐటీయూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వర్లు అన్నారు. ఖమ్మం జిల్లా ఖమ్మం గ్రామీణ మండలం పెద్దతండా ప్రధాన చౌరస్తాలో అంగన్వాడీల నిరవధిక సమ్మె 4వ రోజు కు చేరింది. నాలుగు మండలాల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ లో గౌరవ వేతనం పేరుతో వెట్టి చాకిరి చేపిస్తూ మహిళల శ్రమను పాలకులు దోపిడీ చేస్తున్నారన్నారు. భద్రతలేని బ్రతుకులు, చాలి, చాలని వేతనాలతో ఇంకా ఎన్నేండ్లు పనిచేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే బ్యాలెట్ బాక్స్ బద్దలు కొట్టి బుద్ధి చెప్తాం అన్నారు. తక్షణం ప్రభుత్వం చర్చలు జరిపి హామీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. అంగన్వాడిలను ప్రభుత్వ పరం చేసి, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, బి ఎల్ ఓ డ్యూటీ లను రద్దు చేయాలని కోరారు. పని భారం తగ్గించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు పది, అయాలకు ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. పెన్షన్ సౌకర్యం, ప్రమాద బీమా ఐదు లక్షలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు వశపొంగు వీరన్న, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి బి కోటేశ్వరి, జినక శ్వేత, బి లలిత,సారిక, జాయ్యమ్మ, స్వరూప, సుహాసిని, పూలమ్మ, శ్వేత పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే

**సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**




**నూతనకల్, విశాల భారతి:** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బత్తుల సోమయ్య అధ్యక్షతన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభ జరిగింది .ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి హాజరై మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం సాగిన పోరాటం మూలంగానే ప్రజలకు దోపిడీ పీడనల నుండి విముక్తి కలిగిందన్నరు.నిజాం పాలనలో భూములన్నీ జాగీర్దార్లు, జమీందార్ల చేతుల్లో ఉండేవని,వారికి వ్యతిరేకంగా భూమి,భుక్తి,వెట్టిచాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటం సాగించి లక్షలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేసిందన్నారు. బీజేపీ వాస్తవ చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. పుచ్చలపల్లి సుందరయ్య,రావి నారాయణ రెడ్డి, భీంరెడ్డి నర్సింహ్మ రెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి కమ్యూనిస్టుల యోధులు సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారన్నారు. సాయుధ పోరాటానికి సంబంధం లేని బీజేపీ ఆ పోరాటాన్ని హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరించడం దుర్మార్గమన్నారు. ఆనాడు పల్లెల్లో దొరలు జమిందార్లు చేస్తున్న ఆగడాలను ఎదిరించి పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు లదేనని అన్నారు.ఎన్నికల్లో ఓట్ల కోసం హిందూ మతాన్ని రెచ్చగొట్టడం బీజేపీకి అలవాటుగా మారిందన్నారు. ప్రజలు అధిక ధరలు, నిరుద్యోగం,రైతులకు మద్దతు ధర, రాజ్యాంగ పరిరక్షణ,మహిళా రిజర్వేషన్లు,విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలపై పోరాటాలు సాగించాలని ప్రజలను కోరారు. వెట్టిచాకిరీ నుండి విముక్తి కల్పించడం కోసం ఆనాడు నిజాం నవాబును తరిమికొట్టిన స్పూర్తితో దేశంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న మోడీని గద్దె దించేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. నిజాం లొంగిపోయేలా పోరాడిన కమ్యూనిస్టుల త్యాగాలను గుర్తించకుండా బీజేపీ,కాంగ్రెస్,బీఆర్ఎస్ వంటి పార్టీలు తామేదో చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులను చాలువలతో ఘనంగా సన్మానించడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోట గోపి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, బూర శ్రీనివాస్ దండా వెంకటరెడ్డి సిపిఎం మండల కమిటీ సభ్యులు బొజ్జ శ్రీను తొట్ల అచ్చయ్య తొట్ల లింగయ్య మండల నాయకులు కందాల కృష్ణారెడ్డి గజ్జల కృష్ణారెడ్డి ఎర్ర ఉప్పల్ రెడ్డి, శాఖా కార్యదర్శులు గజ్జల శ్రీనివాసరెడ్డి పోలేపాక నగేష్ పంతం వెంకన్న బాణాల శివారెడ్డి బాలకృష్ణ బాణాల విజయ్ రెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి సామ వెంకట్ రెడ్డి అలిపురపు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ కి కృతజ్ఞతలు తెలిపిన 'రేగా'

**మణుగూరు, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇటీవల కొన్ని రోజుల కింద విదేశీ పర్యటన పూర్తిచేసుకుని హైదరాబాద్ వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, సీఎం కేసీఆర్ పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వడంతో నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి కేటీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పోరాటానికి సిద్ధం కావాలి

**కాంట్రాక్ట్ వర్కర్స్ రాష్ట్ర నాయకులు ఎండీ గౌస్**

**మణుగూరు, విశాల భారతి :** సింగరేణి లో 18 రోజుల పాటు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహించిన సమ్మె ఫలితంగా యాజమాన్యంతో జరిగిన ఒప్పందం అమలుకై సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు మరో మారు పోరాటానికి సిద్ధం కావాలని ఐఎఫ్టియు అనుబంధ ప్రగతి శీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎండీ గౌస్ పిలుపునిచ్చారు. గురువారం ఏరియాలోని సి టైప్ కాలనీ కార్మికులతో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2013లో బొగ్గు పరిశ్రమ యాజమాన్యాలకు, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతన ఒప్పందం జరిగిందని దానిని సింగరేణిలో ఇంతవరకు ఎందుకు అమలుపరచలేదని ఆయన యాజమాన్యాన్ని ప్రశ్నించారు. 11వ వేతన ఒప్పందాన్ని బొగ్గు పరిశ్రమలోని కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వర్తింపజేయాలని, కనీసం ఒకటో కేటగిరి వేతనాన్ని అయినా అమలుపరచాలని ఐఎఫ్టియు అనేక సంవత్సరాల నుంచి ఉద్యమాలు నిర్వహిస్తూనే ఉన్నదని ఆయన తెలిపారు.ఢిల్లీ, నాగపూర్, కలకత్తా,హైదరాబాద్ నగరాల్లో వేజ్ బోర్డు సమావేశాలు జరుగుతున్న సమయంలో కూడా ధర్నాలు నిర్వహించి ఆందోళన కార్యక్రమాలు చేశామని అయినప్పటికీ కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో అత్యంత వెట్టి చాకిరికి, శ్రమదోడికి గురవుతున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు,ఒకటవ కేటగిరి వేతనం, చట్టబద్ధంగా రావలసిన హక్కులను అమలు చేసే విధంగా సంఘాలు బాధ్యత వంచి అమలు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. సమ్మె ఒప్పందం అమలు కై మరో మారు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పోరాటానికి సిద్ధమవ్వాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం నర్సరీ కార్మికులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఆల్తి ఇందిరా,ఎం దేవి, సహాయ కార్యదర్శిగా ఆర్ లక్ష్మి రేణుక, ఉపాధ్యక్షులుగా ఆర్ సాంబయ్య, కోశాధికారిగా సిహెచ్ కమల, సభ్యులుగా కే శ్రీలక్ష్మి భూక్య లక్ష్మి, కే లక్ష్మి, పి ఉమా, ఎస్ నాగశ్రీ, కే నీలం తదితరులను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కార్మిక వర్గ హక్కులకై ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ప్రమాణం చేశారు.



# మానుకోటను సుందరంగా తీర్చిదిద్దుతాం

**కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్ ,విశాల భారతి:** మానుకోటను సుందరంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం మహబూబాబాద్ మున్సిపల్ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు స్థానిక శాసనసభ్యులు బాణోత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తో కలిసి కలెక్టర్ సందర్శించి పనులను పర్యవేక్షించారు. తొలుత మహబూబాబాద్ పట్టణం లోని నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక రహదారి విస్తరణ పనులు పరిశీలిస్తూ ప్రజాప్రతినిధులు, వర్తకులు సహకరించాలని కోరారు. వివేకానంద విగ్రహం నుండి ఈదుల పూస పల్లి వెళ్లే రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తదనంతరం ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధి పనులు పరిశీలిస్తూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. చేపట్టే పనులు ఉపయోగకరంగా ఉండాలన్నారు. ఐ.డి.ఓ.సి వద్ద కురవి రోడ్డులో నిర్మిస్తున్న నూకల రామచంద్రారెడ్డి విగ్రహ స్థాపన పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ వెంకన్న, 34 వార్డ్ కౌన్సిలర్ గుండా స్వప్న పోతురాజు, మున్సిపల్ డి ఈ ఉపేందర్ జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ కుమార్ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్ చార్జి మేడి ప్రియదర్శిని**

**నార్కట్ పల్లి , విశాలభారతి :** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నార్కట్ పల్లి పట్టణంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం చేపట్టిన ధర్నాలో బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని పాల్గొని మాట్లాడుతూ 40 ఏండ్ల నుంచి సేవలాందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను ఎందకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. అంగన్వాడీలు గ్రామాల్లో బాలింతలకు, పిల్లలకు పౌష్టికారాన్ని అందిస్తున్నారని,ప్రభుత్వ సర్వేలు చేపడుతున్నారని ఇప్పటికీ అంగన్వాడీ టీచర్ రూ.13843, ఆయాలకు రూ.7800 వేతనాలు ఇస్తున్నారని వాటితో వారి కుటుంబం ఎలా గడుస్తుందన్నారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు. నిత్యవసరాల ధరలు విపరీతంగా పెరి గాయని, ఇంటి అద్దెలు, గ్యాస్ ధరలు, కూరగాయల ధరలు పెరిగాయని దీంతో ప్రస్తుతం వస్తున్న జీతం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్, చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, కృష్ణ, మహేష్, సంతోష్, ఉదయ్, యోగి బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**పాలకుర్తి, విశాల భారతి:** అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన చెరిపల్లి ఇదయ్య మృతి చెందగా వారి కుటంబసభ్యులను కలిసి పరామర్శించి వారి కుటుంబానికి 50కిలోల బియ్యం నిత్యావసరాలను ప్రముఖ వ్యాపారవేత్త తాళ్లపల్లి చంద్రశేఖర్ సహకారంతో అందించిన అమ్మచారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ చెరిపల్లి కుమార్ మృతుడి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# నకిలీ విలేకరుల అరెస్ట్



**బూర్గంపాడు, విశాల భారతి :** ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి విలేకరులమని చెప్పుకొని వసూళ్లకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను బూర్గంపాడు పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి విలేకరులమని చెప్పి అక్కడ ఉపాధ్యాయులను డబ్బులు డిమాండ్ చేశారు. అనుమానం వచ్చిన ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. వారిని నకిలీ విలేకరులుగా గుర్తించారు. ఉపాధ్యాయురాలు వసుంధర ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వీరు ఇటీవల కాలంలో చాలామంది వద్ద విలేకరుల పేరిట డబ్బులు వసూళ్లు చేశారని తెలిపారు. బూర్గంపాడు మండలంలో పుట్టకొక్కుల పుట్టకొస్తున్న అక్షరం ముక్క రాని అనుభవం లేని విలేకరులు ఒకవైపు, మరోవైపు ఆంధ్ర తెలంగాణ అనే సరిహద్దులు లేకుండా రెక్కలు కట్టుకొని ఎక్కడపడితే అక్కడ వాలిపోతూ వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ విలేకరులు, పెన్ను చేత పట్టుకోవడం కూడా రాని కొత్తగా పుట్టుకొస్తున్న విలేకరులు, వీరి ఆగడాలకు ఎన్నో సంవత్సరాలుగా జర్నలిజం లో కొనసాగుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న ఎంతోమంది జర్నలిస్టుల మనోభావాలు దెబ్బ తినడమే కాకుండా కొత్తగా పుట్టుకొచ్చిన విలేకరుల ఆగడాలకు జర్నలిజం అనే పదం పై అర్థమే మారిపోతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న విలేకరులు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు కొత్తగా పుట్టుకొస్తున్న విలేకరులు అనే వారిపై విలేకరుల ముసుగులో దందా కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లాలోని విలేకరులు అధికారులను కోరుతున్నారు.



# పథకాల పేరుతో ప్రజాధనం నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇర్పా రవికుమార్**

**దుమ్ముగూడెం, విశాల భారతి :** బహుజన సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కంచర్ల సింహాద్రి ఆధ్వర్యంలో ఇంటింటికి బి ఎస్ పి ఆర్ ఎస్ పి కరపత్రాల ప్రచారంలో భాగంగా గౌరవరంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా అధ్యక్షులు ఇర్పా రవి కుమార్ పరిశీలించారు. అక్కడి ప్రజలను అడగగా డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పేర్లు చెప్పారు, కానీ ఇండ్లు ఇవ్వలేదని అవి మొత్తం నాసిరకంగా ఉన్నాయని ఇందులోకి రావడానికి భయపడుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మాయమాటలతో పాలన చేస్తుంది అనడానికి ఇవే నిదర్శనం అన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందిస్తామని చెప్పి నాసిరకంగా ఇండ్లను నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. పథకాల పేరుతో డబ్బు దండుకొని ప్రజల అభివృద్ధిని మర్చిపోయారు. ఇక్కడ ఇండ్లు మొత్తం చెట్లపొదలతో నిండిపోయి, మందుబాబులకు అడ్డాగా మారిందని వారు ఎద్దేవా చేశారు. అవాంఛనీయ కార్యకలాపాలకు నిలయంగా మారాయని, అదే విధంగా పెద నల్లబల్లి పల్లె ప్రకృతి వనం పేరిట బోర్డులు ఉన్నాయి గాని ప్రకృతి వనం మాత్రం కనిపించకుండా పోతున్నాయని వారన్నారు. వాటికి కొన్ని కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని మరి ఈ పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం తక్షణమే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అప్పగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అదేవిధంగా ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేందుకు పల్లె ప్రకృతి వనాలు అందుబాటులో ఉండేలా చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

లేనిచో రానున్న రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వం పతనం కాక తప్పదని, ఇకనైనా మాయమాటల ప్రభుత్వాలను నమ్మకుండా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలందరూ ఏకమై బహుజన రాజ్యస్థాపనకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్ రావు, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు సోడి వీరస్వామి , బొర్రా రాజు, సున్నం సుభద్ర , సున్నం ముతేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి




**కోదాడ, విశాల భారతి:** కోదాడ మండల పరిధిలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కోదాడ మండల సమాఖ్య సర్వజన మహాసభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి. ఈ సందర్భంగా ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళలు స్వయం సమృద్ధి సాధించి ముందడుగులు వేయాలని ఆర్థికాభివృద్ధి సాధించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా కృషి చేస్తూ స్వయం సహాయక సంఘాలను పటిష్ఠ పరిచిలోన్లు మంజూరు చేస్తూ మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుందని ప్రభుత్వ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహిళలను మహారాణులను చేసే ప్రభుత్వానికి, కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అండగా నిలవాలని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వి ఓ ఏ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వీరబాబు, స్త్రీ నిధి ఆర్ ఎం, మేనేజర్, విఓఏ లు, మండల సమాఖ్య ఎకౌంటెంట్ కవిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం



**మణుగూరు, విశాల భారతి :** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లోని అన్ని ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీ ఉదయం 11 గంటల లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని నేరుగా దరఖాస్తు ఫారం తో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఐటీఐ కి వచ్చి సీటు పొందవచ్చును. ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతాయి అన్నారు ఈ అవకాశాన్ని స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే సీటు కేటాయించిన వారికి ఈ అవకాశం ఉండదన్నారు.

# అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్**



**మహబూబాబాద్/ తొర్రూర్, విశాల భారతి:** అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత తో పాటు, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, అంగన్వాడీలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలనీ సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ అన్నారు.నాలుగో రోజు సమ్మెలో భాగంగా తొర్రూర్ ప్రాజెక్టు కార్యాలయం నుండి పాల కేంద్రం సెంటర్ వరకు మానవహారం చేయడం జరిగింది.అనంతరం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఏసిడిపిఓ ఇందిర కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఈ సమ్మెను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ప్రాజెక్ట్ కార్యదర్శి పసుల స్వరూపాలు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పది లక్షల రూపాయలు, హెల్పర్లకు రూ. ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడీలు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, ప్రమాద భీమా సౌకర్యం క్రింద ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తిస్తూ ప్రభుత్వం ప్రకటించిన సర్క్యులర్లను వెంటనే జారీ చేయాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని అంగన్వాడీ సెంటర్లకు పక్కా భవనాలు నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించేది పోయి కక్ష సాధింపు చర్యలకు దిగడం విడ్డూరమని అన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులు సమ్మెలో ఉండంగా మిగతా అధికారులను పంపి దౌర్జన్యంగా అంగన్వాడి సెంటర్ల తాళాలు కొట్టడం దౌర్జన్యం అని ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని వారు ఎద్దేవా చేశారు. వర్కర్లందరూ సమ్మెలో ఉండగా ప్రభుత్వ అనుకూల సంఘాల నాయకులు తూతూమంత్రంగా చర్చలు జరిపి, చర్చలు సఫలమైనయని ప్రకటనలు ఇస్తూ బిర్యానీ దావతులు చేసుకోవడం,కింది స్థాయి ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేయడం కేసిఆర్ నియంతృత్వ పాలనకు నిదర్శనమని వారు అన్నారు. ప్రభుత్వం ముందుగానే వివరిస్తే రానున్న రోజుల్లో అన్ని రంగాల కార్మికులను కలుపుకొని ఈ ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీసీ నాయకులు బంధు మహేందర్, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, రవి, దర్గయ్య,, యాకన్న సుమన్,అంగన్వాడీ యూనియన్ నాయకులు శైలజ,సుకన్య, మంజుల ఝాన్సీ సరళ లలిత సంధ్యారాణి రాజేశ్వరి, యక లక్ష్మి, రేణుక తొర్రూర్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పెద్ద వంగర తొర్రూర్ మండలాల అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.



# అంగన్వాడీ తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మహబూబాబాద్ /దంతాలపల్లి, విశాల భారతి :** మండలం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్ లను పరుష్కరించాలని,నిరవధిక సమ్మె చేస్తుండగా బీరిశెట్టిగూడెం గ్రామంలో రెండు అంగన్వాడీ సెంటర్ తాళాలు గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టారని అంగన్వాడీ టీచర్ దాసరోజు శ్రీమతమ్మ,హెల్పర్ మిడతపల్లి నర్మద,అంగన్వాడీల సంఘము నాయకులు దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్సై తారచంద్, హెడ్ కానిస్టేబుల్ శివరాత్రి వెంకటయ్య పిర్యాదు చేశారు.అంగన్వాడీ సెంటర్లో పిల్లలకు ఇవ్వాల్సిన ఫీడింగ్ కోడిగుడ్లు,పాలు,పప్పు నూనె,బియ్యం, వంట గ్యాస్ తదితర వస్తువులు ఉన్నాయని తెలియజేసారు. మేము లేని సమయం చూసి తాళాలు పగల గొట్టిన వ్యక్తుల పై విచారణ జరిపీ చట్టపరమైన చర్య తీసుకోవాలని వారు పిర్యాదు లో పేర్కొన్నారు అంగన్వాడీ సంఘం మండల అధ్యక్షురాలు అనుమాండ్ల రమాదేవి,విజయలక్ష్మి, మంగమ్మ, పంతం వెంకటలక్ష్మీ,శిల్ప,పద్మ, పూలమ్మ,సునీత, కవిత,శాంత,తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ లో చేరిన వ్యాపారవేత్త రాజేందర్ యాదవ్

**మహబూబాబాద్/ తొర్రూర్, విశాల భారతి:** పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత, రియల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ హైదరాబాదులోని కేటీఆర్ నివాసంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ నాన్ లేఔట్ వెంచారులలో ప్లాట్స్ కొన్న వారికి ఇంటి పర్మిషన్ ఇవ్వాలని,ప్లాట్ కొన్నవారికి ఎలాంటి సమస్య లేకుండా పరిష్కారం చేయాలని మంత్రి కేటీఆర్ ను కోరారు. మంత్రి కేటీఆర్ స్పందించి నాన్ లేఅవుట్ వెంచర్లలో ప్లాట్లు కొన్నవారికి అతి త్వరలో పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఇందుకు సహకరించిన రైతు సమన్వయ కమిటీ రామసహాయం కిషోర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,రాజేందర్ యాదవ్ ధన్యవాదములు తెలిపారు.



# ఎస్సీ కాలనీల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

**జడ్పీటీసీ పోశం నరసింహారావు**

**మణుగూరు, విశాల భారతి :** బీఆర్ఎస్ పార్టీ మణుగూరు టౌన్ నాయకులు పొడుతూరి విక్రమ్ అధ్యక్షతన మణుగూరు కోటకట్ట(హరిజనవాడ) 116వ బూత్ నందు గురువారం నాడు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జడ్పిటిసి పోషం నరసింహారావు ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యం బాబుహాజరై కోటకట్ట(హరిజనవాడ)నందు గడపగడపకు తిరుగుతూ మన ముఖ్యమంత్రి కేసీఆర్, మన స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను గురించి వివరించారు. విశిష్టమైన పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న నాయకుడు కేసీఆర్ మరియు పినపాక నియోజకవర్గానికి అభివృద్ధి అనే పదాన్ని పరిచయం చేసి ముందుకు సాగుతున్న నాయకుడు రేగా కాంతారావుని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని స్థానికంగా ఉన్న ప్రజలకు తెలిపారు. ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారాలు నమ్మవద్దని స్థానికంగా ఉన్న ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పొడుతూరి ముత్తయ్య,గుండోజి శ్రీనివాసాచారి,పాండు మరియు మరికొందరు స్థానిక నాయకులు,మహిళా నాయకులు,యువజన నాయకులు పాల్గొన్నారు.




# అంకిత భావంతో పనిచేసే వారికి గుర్తింపు

**తుంగతుర్తి సీఐ బ్రహ్మ మురారి**

**తుంగతుర్తి , విశాల భారతి:** ఈనెల 9 తారీఖున నిర్వహించినటువంటి జాతీయ లోకాదాలత్ కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి ,నాగారం రెండు సర్కిల్ పరిధిలో అత్యధికంగా తుంగతుర్తి పోలీస్ స్టేషన్ నుండి ఏకకాలంలో 573 కేసుల పరిష్కారం చూపిన సిబ్బందిని గురువారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో సీఐ బ్రహ్మ మురారి అభినందించారు. తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న కోర్ట్ కానిస్టేబుల్ విజయ్ కుమార్, రైటర్ లింగరాజు ,హోంగార్డ్ ,రవి తునికి వెంకన్న లు ఈ కేసుల పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. పనిచేసిన వారికి ఎప్పుడూ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. శాఖ పరంగా వారి ప్రతిభకు తగిన ప్రాధాన్యతను ఉంటుంది అన్నారు. అనంతరం వారికి నగదును రివార్డుగా అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐలు ఖాజా మోహినిద్దీన్, రామ్కోటి , ఇతర కానిస్టేబుళ్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ వర్గీకరణ చేసేదాకా పోరాటం ఆగదు

**భద్రాచలం, విశాల భారతి :** ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో, పార్లమెంట్లో వర్గీకరణ చట్టబద్ధతకై చేస్తున్న పోరాటంలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈనెల జరిగే రిలే నిరాహార దీక్షలో భాగంగా మహిళా నాయకులు సుహాసిని సూర్య వాణి ఆధ్వర్యంలో భద్రాచలం కేంద్రంలో దీక్ష ప్రారంభించారు దీక్షను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు కొనసాగుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి మాదిగ మాదిగ ఉప కులాలు ఎస్సీ వర్గీకరణ పట్ల, అర్థం చేసుకొని ఈ నెలలో జరుగుతున్న ప్రత్యేకత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి, ఆర్టికల్ 341, సవరణ చేసి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ కల్పించి, మాదిగ మాదిగ కులాలకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాలను కోరుతున్నాము, లేనియెడల మాదిగల ఆవేదన ఆవేశంగా మారి, రానున్న ఎన్నికల్లో మాదిగల తీసుకునే నిర్ణయానికి బలి కావద్దని డిమాండ్ చేశారు. ఈ దీక్ష కు సంఘీభావం తెలిపిన వారు ముద్ద పిచ్చయ్య దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నాయకులు భవాని.నవ్య సునీత. సులోచన. నాగసాయి.సుభాషినిస్ ఈ దీక్షలో తదితరులు పాల్గొన్నారు.

# 9ఏండ్లుగా నిరుద్యోగులు మోసం చేస్తున్న కెసిఆర్..

- **కిషన్ రెడ్డి దీక్షను భగ్నం చేయడం సిగ్గుచేటు..**
- **గునుకులపల్లి ఉపసర్పంచ్ కూన పోశయ్య.**



**చిగురుమామిడి,విశాల భారతి:** 9సంవత్సరాలుగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పుకుంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేస్తున్నారని బిజెపి నాయకులు,ఉపసర్పంచ్ కూన పోచయ్య ఆరోపించారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లి గ్రామంలో గురువారం ఉపసర్పంచ్ పోచయ్య మాట్లాడుతూ బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద నిరుద్యోగులకు మద్దతుగా చేపట్టిన నిరసన దీక్షను పోలీసులు భగ్నం చేయడం సిగ్గుచేటు అన్నారు.నిరుద్యోగులకు 3016రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న కేసీఆర్ తన హామీని నిలబెట్టుకోలేదని ధ్వజమెత్తారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజావ్యతరేక విధానాలను అవలంబిస్తున్న సీఎం కేసీఆర్ సర్కార్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పోచయ్య పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియమకాలని ప్రజలను మోసం చేసి న్యాయం చేయమని అడిగితే బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు.రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పోచయ్య తెలిపారు.

# డెంగ్యూ జ్వరంతో ఇద్దరు మహిళలు మృతి





**వాజేడు, విశాల భారతి :** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలో డెంగ్యూ డేంజర్ బెల్ కొడుతుంది. ఒకే రోజు ఇద్దరు మహిళలు డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మృతి చెందారు అదేవిధంగా రెండు నెలల కాలంలో ఐదుగురు వ్యక్తులు డెంగ్యూ జ్వరంతో మృతి చెందడంతో ఈ ప్రాంత వాసులు భయాందోళనకు గురవుతున్నారు జ్వరాల బారిన పడిన రోగులకు ఇక్కడి ఆర్ఎంపి వైద్యులు మితిమీరిన వైద్యం చేస్తుండడంతో అనారోగ్యానికి గురై మృతువాదపడుతున్నారని వాదనలు వినిపిస్తున్నాయి వారి స్థాయికి మించి వైద్యం చేస్తూ యాంటీబయాటిక్ మందులు ఎక్కువగా వాడుతుండడంతో కిడ్నీలు ఫెయిల్ రోగులు చనిపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇంత జరుగుతున్న సంబంధిత వైద్యశాఖ అధికారులు డెంగ్యూ జరాలపై స్పందించకపోవడం ప్రత్యేక క్యాంపులు నిర్వహించకపోవడంతో ప్రజల్లో అవగాహన లేక మృత్యువాత పడుతున్నారు. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ఘనపురం గ్రామానికి చెందిన కురుసం రజిని 37 సంవత్సరాలు గత మూడు రోజులుగా జ్వరం రావడంతో స్థానిక జగన్నాధపురం ఓ ఆర్ ఎం పి డాక్టర్ వద్ద వైద్యం చేయించుకుంది ఆమె ఆరోగ్యం బుధవారం క్షీణించడంతో ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ములుగు జిల్లా కేంద్రం ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యం పొందుతూ గురువారం ఉదయం మృతి చెందింది అదేవిధంగా చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన మనీషా(25) తమ తల్లిదండ్రుల ఊరు అయిన మురుమూరు కాలనీ గ్రామానికి రాఖీ పండుగ నిమిత్తం వచ్చి డెంగ్యూ జ్వరం బారిన పడింది ఆమె ఆరోగ్యం క్షీణించడంతో భద్రాచలం ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు అక్కడ కూడా ఆమె ఆరోగ్యం నయం కాకపోవడంతో ఖమ్మం ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అక్కడ వైద్యం పొందుతూ గురువారం ఉదయం మృతి చెందింది ఒకేరోజు ఒకే పంచాయతీకి చెందిన వివిధ గ్రామాల్లోని ఇద్దరు మహిళలు డెంగ్యూ జ్వరంతో మృతి చెందడంతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామాల్లో ఇంటికి ఇద్దరు చొప్పున జ్వరంతో మంచాన పడి మూలుగుతున్నారు. గడిచిన రెండు నెలల కాలంలో మురుమూరు పంచాయతీలోని కొప్పుసురు గ్రామానికి చెందిన. సావిరి రాజు, సాధన పల్లి లాల్ సయాబ్, ఎస్.కె రజిని మృతిచెందగా గురువారం మరో ఇద్దరు మహిళలు మృతి చెందడంతో రెండు నెలల కాలంలో డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన వారి సంఖ్య ఐదుకు చేరుకుంది ఇలా ఒకే పంచాయతీలో డెంగ్యూ జ్వరంతో మృతి చెందుతూ ఉండడంతో ఆ ప్రాంతవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ఈ ప్రాంత ప్రజలను కాపాడాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.



# 4వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల నిరసన

**మణుగూరు, విశాల భారతి :** మణుగూరు మండల కేంద్రంలో అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న 4వ రోజు రిలే నిరహర దీక్షకు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బియస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల ప్రకారం బియస్పి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా పినపాక అసెంబ్లీ ఇంచార్జి అలెం కోటి మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది న్యాయమైన కోరికలను నెరవేర్చాలని కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇ ఎస్ ఐ వంటి మౌలిక సదుపాయాలను కలిపించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని తెలంగాణలో ఉన్నటువంటి ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకి అన్యాయం జరిగిందని అన్నారు. బిఎస్పి పార్టీ అధికారంలోకొస్తే కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తారని కనీస వేతనం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో భద్రాద్రి జిల్లా ఇంచార్జ్ నల్లగట్ల రఘు, జిల్లా ఇ సి మెంబెర్ పాక వెంకటేశ్వర్లు పినపాక నియోజకవర్గ ఇంచార్జి అల్లం కోటి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇసంపల్లి శివ,ప్రచార కార్యదర్శి పీక మల్లేష్,ఎ డబ్ల్యూ టి లు బి శ్యామల,డి మల్లేశ్వరి, పి విజయ కుమారి, పి హేమలత, యం అరుణ, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పాలకులను గద్దె దింపాలి

**కిషన్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బీజేపీ ఆందోళన**

**నల్గొండ , విశాల భారతి :** కేంద్ర మంత్రి వర్యులు రాష్ట్ర అధ్యక్షుడు గౌ"జి.కిషన్ రెడ్డి గారి అక్రమ అరెస్టును నిరసిస్తు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నల్గొండ పట్టణ కేంద్రం లోని సుభాష్ చంద్ర బోస్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజేపి నాయకులు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్యులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి మా కిషన్ రెడ్డి గారు నిరుద్యోగులకు అండగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతిని అమలుచేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని చెప్పి దీక్ష చేపడుతుంటే అక్రమంగా అన్యాయంగా అరెస్ట్ చేసి ఇబ్బంది గురిచేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైనది తొమ్మిదేళ్ల పాలనలో ఇప్పటివరకు యువత కు ఉద్యోగాలు కల్పించకుండా మాయమాటలతో ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన పాలనను రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే సమయం ఎంతో దూరంలో లేదు అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు గోలీ మధుసూదన్ రెడ్డి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ గారు జిల్లా ఉపాధ్యక్షుడు దాసోజు యాదగిర చారి గారు,జిల్లా కార్యదర్శి పోతేపాక లింగస్వామి గారు,జిల్లా అధికార ప్రతినిధి భోగరి అనిల్ కుమార్ గారు, విజయందర్ రెడ్డి గారు,జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ఐతరాజ సిద్దు గారు, గడ్డం మహేష్ గారు, టంగుటూరి శ్యామ్ గారు, పల్ రెడ్డి నరేందర్ రెడ్డి గారు,యువ మోర్చ నాయకులు నరేందర్ రెడ్డి గారు,ప్రసాద్ గారు శాంతి స్వరూప్ గారు, మహిళా మోర్చ నాయకులు కాశమ్మ గారు నేవర్సు నీరజ గారు ,అనుముల లో దేవి గారు హైమా గారు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండ్రాతి మడుగు పాఠశాలలో హిందీ భాషాదినోత్సవం

**మహబూబాబాద్/ కురవి, విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం జడ్పీహెచ్ఎస్ (విలేజ్) గుండ్రాతి మడుగు పాఠశాల యందు హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల హిందీ పండిట్ జి. లక్ష్మా విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశం లో ఉపాధ్యాయులు పాల్గొని హిందీ పండిట్ లక్ష్మకు ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూజారి లక్ష్మయ్య మాట్లాడుతూ.. హిందీ భాష అనేది మన జాతీయ భాష దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లాల్సి వచ్చిన హిందీ అనేది నేర్చుకొని ఉంటే అక్కడ మనగలుగుతారు. అని హిందీ భాష దేశంలోనే ఉత్తరాది రాష్ట్రాలలో నివసించడానికి ఉపయోగపడుతుందన్నారు. భారతీయులందరినీ ఏకం చేయడానికి ఒక భాషగా హిందీ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చదవడం చిత్రం పఠనం పోటీలను నిర్వహించి తరగతి వారీగా ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత, యాదగిరి, నరేందర్, జబ్బారుల్లాబేగ్, రమ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్17ను విద్రోహ దినంగా జరపాలి

**సీపీఐ న్యూడెమోక్రసీ నాయకుడు ఇందూరు సాగర్**




**నల్గొండ, విశాల భారతి:** 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది విమోచనమో, విలీనమో కాదని ముమ్మాటికి విద్రోహమేనని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్ అన్నారు. స్థానిక శ్రామిక భవనంలో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమి,బుక్తి,వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం నిజాం నవాబ్, రజాకారులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం జరిగిందని, ఈ పోరాటంలో నాలుగు వేలకు మందికి పైగా ప్రజలు ప్రాణ త్యాగాలను చేసి, మూడు వేలకు పైగా గ్రామ స్వరాజ్యాలను స్థాపించుకున్నారని, 10 లక్షల ఎకరాలకు భూములకు పైగా పేద ప్రజలు భూస్వాముల నుండి,దొరలు, పటేల్ ,పట్వారిల నుండి అస్తగతం చేసుకున్నారని అన్నారు. తెలంగాణలో నిజాం, ఖాసిం రిస్వి అనుసరించిన విధానాలతో ప్రజలు ధన,మాన ప్రాణాలను కోల్పోయారని పేర్కొన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో ఊరూరా సాయుధ పోరాటాన్ని విస్తృతపరిచి ప్రజలను చైతన్యవంతం చేశారని, నీభాంచన్ దొర కాల్మొక్త అన్నచేతులతోనే బంధువులు పట్టించి దొరలపై నిజాం, కాసిం రిజ్వి సైన్యంపై తిరుగుబాటు చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతం కమ్యూనిస్టుల చేతుల్లోకి పోతుంది అనే భయంతో నిజాం నవాబు నాటి నెహ్రూ పటేల్ సైన్యం వద్ద మోకరిల్లి లోపాయి కర ఒప్పందం చేసుకొని తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి రహస్య ఒప్పందాలను కుదుర్చుకొని 1948 సెప్టెంబర్ 17న ఆపరేషన్ పోలో "పోలీస్ చర్య" పేరుతో వేలాది మంది బలగాలను, పటేల్ సైన్యాన్ని, మిలటరీ బలగాలను తెలంగాణలో మోహరించి తెలంగాణ ప్రాంతంలో ప్రజలపై, మహిళలపై దాడులు చేసి వికృతంగా చంపడమే కాకుండా పైశాచికంగా మహిళలపై అత్యాచారాలు జరిపి వేలాది మందిని చంపిన దుర్ఘటన సెప్టెంబర్ 17 అని అన్నారు. ఇలాంటి సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు విద్రోహ దినంగా చీకటి రోజుగా పాటించాలని వారు పిలుపునిచ్చారు. వందలాది మంది తెలంగాణ ప్రజలు చనిపోతే ఆరోజు విమోచన ఎట్లవుతుందని అది ముమ్మాటికి విద్రోహమేనని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విప్లవ శ్రేణులు జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 17న విద్రోహ దినంగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బొంగరాల నర్సింహ,బొమ్మిడి నగేష్, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి పోలె పవన్,నాయకులు కుంచం వెంకన్న,రావుల వీరేశ్,దాసరి నర్సింహ, జానపాటి శంకర్,కత్తుల చంద్రశేఖర్, స్వామి,బొమ్మపాల అశోక్,మామిడాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌కేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ గణేశ్‌విగ్రహాల పంపిణీ

**నల్గొండ, విశాల భారతి:** వినాయక చవితి సందర్భంగా గురువారం ఆర్ కే ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధిపతి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్‌భారీ గణేశ్‌విగ్రహాలను పంపిణీ చేశారు.



## దున్న లింగయ్య మృతి బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**

**నడిగూడెం, విశాలభారతి :** మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ విశ్రాంత ఉద్యోగి దున్న లింగయ్య మృతి బాధాకరమని కోదాడ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు నలమాల ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు గురువారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన లింగయ్య భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ పందిరి వెంకటరెడ్డి మండల కార్యదర్శి వేపూరి సుధీర్ తిరుపతమ్మ దున్న శ్రీనివాస్ పల్లపు శ్రీను ప్రతాప్ రెడ్డి శ్రీరాముల వెంకన్న కత్తి విజయ్ గంటె పంగు విజయ్ మౌలానా శ్రీకాంత్ దినేష్ దున్న రాజు, శ్రీను, మోసిన్ బేగ్,స్వామి బుచ్చయ్య సురేష్ ఆనంద్ నరేష్ దున్న వెంకన్న రాజా వంశీ క్రాంతి తదితరులు ఉన్నారు.



## సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్
- కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

**గుర్రంపోడు, విశాలభారతి:** సబ్బండ వర్గాల అభివృద్ధికై ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. గుర్రంపోడు మండలం, ఉట్లపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 100 మంది ముస్లిం మైనార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని వీడి నేడు హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసమే కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ వెంటే మేము అంటూ ముందుకు వచ్చిన మైనార్టీ సోదరులను అభినందిస్తూ పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ ధనంజయ, మార్కెట్ డైరెక్టర్ పొదిల్ల శ్రీనివాస్, కో ఆప్షన్ నెంబర్ సలీం, నాయకులు మాతంగి కాశయ్య, ఇటికల శివ, రసూల్, జహీర్, రహీం తదితరులు పాల్గొన్నారు.



## వీరవెల్లి లో కుట్టు మిషన్ల పంపిణీ చేసిన 'కోమటిరెడ్డి'

**భువనగిరి రూలర్, విశాల భారతి :** భువనగిరి మండలం వీరవెల్లి గ్రామంలో ఎంపీ కోమరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. సర్పంచ్ కల్పన శ్రీనివాస చారి పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ సొంత నిధుల నుండి దాదాపు 50మిషన్ లో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడు తు ఫంక్షన్ హాల్ నిర్మాణం కు తన సొంత నిధుల నుండి 5లక్ష లు ఇస్తా అని హామీ ఇచ్చారు. మరియు సీసీ రోడ్లు కు 10లక్ష లు ఎంపీ నిధుల నుండి ఇస్తా అని తెలిపారు మరియు గ్రామం లో ఎలాంటి సమస్య ఉన్న తీర్చు తను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డీసీసీ ప్రెసిడెంట్ సజీవరెడ్డి భువనగిరి నియోజకవర్గం నాయకులు పంజలా రామాంజనేయులు గౌడ్. శివ రాజ్ గౌడ్. సంజీవ్ రెడ్డి. పొత్నాక్ ప్రమోద్ కుమార్.మాజీ మునిపల్ చేర్మన్ బర్రె జహగ్గీర్ ఎలమినేటి కృష్ణ రెడ్డి. చిక్కుల వెంకటేష్. పోతాంశెట్టి వెంకటేష్. బర్రె జహంగీర్. పిఎస్ సిఎస్ చెర్మన్ యాస్ఎమ్ ఎల్ ఎన్ రెడ్డి.నానం కృష్ణ ,బర్రె నరేష్. ఆదినారాయణ. తదితరులు పాల్గున్నారు.



## బోధనాపరికరాలపై స్టూడెంట్లకు అవగాహన

**గరిడేపల్లి, విశాల భారతి:** ప్రీ ప్రైమరీ అండ్ ప్రైమరీ ఎడ్యుకేషన్ టీచింగ్ ఎయిడ్స్ పై పిల్లలు తెలుసుకోవలసిన విషయాల పై అవగాహన. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామం అంగన్వాడి కేంద్రంలో పరిధిలో ప్రి ప్రైమరీ అండ్ ప్రైమరి ఎడ్యుకేషన్ కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ పొందుతున్న సామజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు అవగాహన కలిపించారు. టీచింగ్ ఎయిడ్స్ ఉపయోగించి పిల్లలకు టీచింగ్ ఎయిడ్స్ అనేవి కర్రతోలు బొమ్మలు,పేస్ మాస్క్, వేలుతోలు బొమ్మలు, ఫ్లాష్కార్డులతో కథలను చేప్పారు.టీచింగ్ ఎయిడ్స్ ద్వారా పిల్లలు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకుంటు,ఉత్సాహంగా వింటు,పిల్లలకు ఆశా దృపథం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సాయిమ్మ, ప్రవలీక,మౌనిక, ఉమారాణి, కళ్యాణి, అనుష, సువర్ణా, ఝాన్సీ, స్వప్న, మంగమ్మ, పద్మ విద్యార్థునిలు స్నేహ, హర్షిత, అక్షిత, సింధు,శ్వేత,మధుమిత,రజిత,నాజ్నిన్,పుష్ప తదితరులు పాల్గొన్నారు.




## భీమ్‌గల్ మున్సిపల్ లో సాధారణ సమావేశం

**బాల్కొండ, విశాల భారతి:** భీమ్‌గల్ పురపాలక కార్యాలయంలో చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించడం జరిగిందని ఇంచార్జ్ కమిషనర్ మెప్మా పీడీ జి.రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. హాస్టల్లో క్లీనింగ్ ఉంచుకోవాలని వార్డెన్లు ఆదేశించారు. పలు అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం ఆయన చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ తో కలిసి కస్తూరిబా హాస్టల్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇటీవలే ఆర్డీవో గా ప్రమోషన్ పొంది మెప్మా పీడీగా నియమితులైన జి.రాజేందర్ ను పురపాలక కార్యవర్గం, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రమణ, వైస్ చైర్మన్ గున్నాల బాలభగత్, కౌన్సిలర్ సతీష్‌గౌడ్, బోదిరె నర్యయ్య, లింగయ్య, మల్లెల రాజశ్రీ, మూతలత, తుమ్మ భూదేవి, మల్లెల అనుపమ, ఖైరున్నిసా బేగం, షమీం బేగం, కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**నడిగూడెం, విశాలభారతి:** ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు కావాల్సిన అసలైన విద్య క్రీడలతోనే లభిస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు . గురువారం క్రీడా స్ఫూర్తిని పెంచడమే లక్ష్యంగా నడిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోదాడ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు లాంగ్ మార్చ్ తో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితాన్ని చదవడంలో క్రీడలదే ప్రముఖ పాత్ర అన్నారు. క్రీడా స్ఫూర్తిని తీసుకొని విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు.ప్రస్తుత ఆధునిక యుగం ఒత్తిడికి గురవుతున్న పిల్లలను బయట పడేయటంలో క్రీడలదే ప్రధాన పాత్ర అన్నారు. క్రీడలలో గెలుపు, ఓటముల ద్వారా వచ్చే అనుభవాలు జీవితంలో వచ్చే ఆటు, పోటులను తట్టుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడాకారులకు ఉపయోగపడే ఏ కార్యక్రమంలో అయినా నా భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు.క్రీడలతో కూడిన పరిపూర్ణ విద్యకు కేరాఫ్ గా ను ప్రభుత్వ పాఠశాలలను తీర్చిద్దిద్ది కోదాడ నియోజకవర్గమును క్రీడా హబ్ గా తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. నిత్య జీవితంలో ఒత్తిడిని జయించాలన్నా, జీవితంలో ఎత్తుపల్లాలను ఎదుర్కోవాలన్నా క్రీడలు గొప్ప సాధనాలని అన్నారు . మానసిక ఉల్లాసం దేహ దారుఢ్యం తో పాటు క్రీడా స్ఫూర్తిని నింపుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. సూర్యాపేట జిల్లాలో వ్యాయామ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సొంత ఖర్చులతో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డివిజన్ స్థాయి క్రీడలను నిర్వహించి స్పోర్ట్స్ నిర్వహణ, క్రీడాకారులకు భోజనాలు ఏర్పాట్లు, క్రీడా దుస్తులు, ప్రైజులు తదితర ప్రతిదీ అన్ని తానే నిర్వహించిన ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సలిం షరీఫ్,స్కూల్ గేమ్స్ సమాఖ్య జిల్లా కార్యదర్శి అజాంబాబా, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేశం, డివిజన్ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ప్రకాష్, కార్యదర్శి నాగేశ్వరావు, ఎమ్మార్వో నాగేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు , క్రీడా అభిమానులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## 'కేవీకే క్షేత్రాన్ని సందర్శించిన యాదాద్రి రైతులు'

**గరిడేపల్లి , విశాల భారతి :** సమగ్ర వ్యవసాయ విధానాలపై అవగాహన పొందడానికి యాదాద్రి భువనగిరి జిల్లా రైతుల బృందం కెవికె ని సందర్శించినట్లు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి.లవ కుమార్ తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కెవికె లో దాన్ ఫౌండేషన్ స్వచంద సంస్థ వారి అధ్వర్యంలో సంస్థాన్ నారాయణపూర్ మండలం నుంచి వచ్చిన రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం సమగ్ర వ్యవసాయ విధానాలపై మరియు సేంద్రియ వ్యవసాయ విధానాలు మొదలగు పలు అంశాలపై వివరించారు.కేవలం వ్యవసాయం కాకుండా ఉద్యాన,పాడిపంటలు చేయడం ద్వారా రైతులు ఆదాయం పొందవచ్చున్నారు. ఒక పంట ద్వారా వచ్చిన ఉత్పత్తులు మిగులు అవశేషాలను సమగ్ర పశు పోషణ లో వినియోగించుకోవడం లాభదాయకంగా ఉంటుందని తెలిపారు.క్షేత్ర సందర్శనకు వచ్చిన రైతులను పలు ప్రదర్శ మరియు ఉత్పత్తి విభాగాలలో ఆచరిస్తున్న పద్ధతుల పై ప్రాక్టికల్ గా అవగాహన కల్పించి, భూసార పరీక్ష కేంద్రం, జీవన వనరుల ఉత్పత్తి కేంద్రం, వర్మి కంపోస్ట్,ఉద్యాన నర్సరీ ప్రొట్రేలలో మొక్కల పెంపకం, పండ్ల మొక్కల ప్రవర్ధన పద్ధతులు, అజోల్లా సాగు, బొప్పాయి, జామ, సీతాఫలం, బత్తాయి, మామిడి, మునగ, మల్చింగ్ విధానంలో బీర, మిరప, టమాటో, వంగ, బంతి పూల సాగు,వర్మీ కంపోస్ట్, వర్మీ వాష్ ,నా డెప్ కంపోస్ట్ తయారీ మొదలగు క్షేత్రాలపై అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే. వి. కే శాస్త్రవేత్తలు ఎ.కిరణ్,డి. ఆదర్శ, సంస్థాన్ నారాయణపురం రైతు ఉత్పత్తి దారుల సంఘం కార్యదర్శి జే మేఘా రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కే.యాదయ్య,బి.భగవంతు,సీహెచ్ కృష్ణా రెడ్డి ల తో పాటు దాన్ ఫౌండేషన్ అసోసియేట్స్ బి లావణ్య,కే మంజుల,కే జయశ్రీ, ఏ అర్చన తో పాటు 40 మంది రైతులు పాల్గొన్నారు.

## బీఎస్పీ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శిగా ఏడెల్లి అఖిల్

**జిల్లా అధ్యక్షుడు ఐనాల పరశురాములు**



**మహబూబాబాద్ / మరిపెడ, విశాల భారతి:** బీఎస్పీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా మరిపెడ మండలంలోని గాలివారిగూడెం గ్రామానికి చెందిన ఏడెల్లి అఖిల్ ను నియమించినట్లు బిఎస్పీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఐనాల పరశురాములు తెలిపారు. ఈ సందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ బిఎస్పీ కేవి నిరంతరం కార్మికుల పట్ల నిలబడి తమ హక్కుల సాధనకోసం పోరాటం చేస్తుందని అన్నారు. జిల్లా నిర్మాణం లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని స్థాయిలలో పూర్తి కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. బిఎస్పీ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి ఏడెల్లి అఖిల్ మాట్లాడుతూ.. కార్మిక రంగా సమస్యల పరిష్కారం కోసం అందరిని కలుపుకొని నిరంతరం ఉద్యమిస్తానని అన్నారు. నా నియామకానికి సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరికలు

**నకిరేకల్‌ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**కట్టంగూర్, విశాల భారతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ మరియు వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం కట్టంగూర్ మండలం గార్లబాయి గూడెం గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు పర్వతం వెంకన్న, పరమేష్ , లింగస్వామి, వానరాశి నర్సింహా, శిరీషాల అంజయ్య, పురణం కోటేష్, వంగూరి జానయ్య, గటిగోర్ల వెంకన్న, తెలు సైదులు, రమేష్‌గట్టిగొర్ల ఐలయ్య లు నార్కట్ పల్లి లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాం, సర్పంచ్ బోడ సరిత యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు వంగురి సైదులు, మండల బిఆర్ఎస్ కో ఆర్డినేటర్ గుండగోని రాములు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
vishalabharathi
Telugu Daily
శుక్రవారం,15.09.2023 | హైదరాబాద్



## ఘనంగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి బర్త్‌డే వేడుక

**అడ్డగూడూరు, విశాల భారతి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత, పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి బర్త్‌డే వేడుకలు అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పటాకులు కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అదే విధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలుపు ఖాయమని అన్నారు. వైఎస్సార్టీపీ తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి ఊడుగు మల్లేశ్‌కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ రాచకొండ రమేష్, టౌన్ అధ్యక్షుడు పూలపెల్లి సోమిరెడ్డి, సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, గూడెపు పాండు ,బొమ్మగాని లక్ష్మయ్య, గూడెపు నాగరాజు, బైరెడ్డి సందీప్ రెడ్డి, రొడ్డ మల్లేష్, వెంకట్ రెడ్డి, బండి మధు ,సర్పంచ్ లు నారగోని అంజయ్య గౌడ్ ,చిప్పలపెల్లి బాలు ,నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదలకు అండ బిజెపి పార్టీ ఎజెండా

**ఆమనగల్లు, విశాల భారతి :** పేదలకు అండ బిజెపి ఎజెండా అని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు ఆచారి చెప్పారు. గురువారం కడ్తల్ మండలం నార్లకుంట తండాలో ఆయన ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో ప్రజలకు అందించి పథకాలను వివరించారు. అనంతరం గ్రామాల అభివృద్ధికి పేదల సంక్షేమ కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చ స్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పాత్లావత్ మన్యా నాయక్, మాజీ ఎంపీపీ వీరయ్య, మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు భగీరథ, రెడ్యా నాయక్, జిల్లా నాయకులు సాయి లాల్ నాయక్, రవీందర్ రెడ్డి, మండల నాయకులు మహేష్, శ్రీశైలం, గడ్డం వెంకటేష్, జంగం వెంకటేష్, రాందాస్ నాయక్, విజయ్ శేఖర్, నరేందర్, ప్రేమ్ కుమార్, గ్రామ నాయకులు హున్య నాయక్, కియా నాయక్, సుభాష్, లచ్చిరాం, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ

- పల్లె పల్లెకు గుండె గుండెకు కాంగ్రెస్
- కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్.



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని జాగిర్యాల్, సుదర్శన్ తాండా, సంతోష్ నగర్ తాండ, మోర్తాడ్ మండలం దొన్కల్, సంతోష్ నగర్ గ్రామాలలో పల్లె పల్లెకు గుండె గుండెకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సునీల్ కుమార్ ఇంటింటి తిరుగుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని వారు చేస్తున్న మాఫీ వడ్డీకి కూడా సరిపోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పారు. అలాగే రూ.5వందలకే గ్యాస్ సిలిండర్,15వేలు రైతు పెట్టుబడి సాయం, భూమి లేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12వేలు, ప్రభుత్వం వచ్చిన తొలి యాడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టికి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థిని మార్చాలి

**ఆమనగల్లు, విశాల భారతి:** ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ అభివృద్ధి చేయలేక ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ ను మార్చాలని ఆమనగల్లు ఎంపీపీ అనిత, అధికార పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆమనగల్లులో వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన విఫలమయ్యారని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ఆయనకు పార్టీ టికెట్ ఇస్తే ఓడిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. సమావేశంలో తెలంగాణ జేఏసీ చైర్మన్ శివలింగం, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, రవీందర్, పరమేష్, చుక్క వెంకటయ్య, కృష్ణరెడ్డి, శేఖర్, నరేష్, బాబా, ప్రభాకర్, విజయ్ రాథోడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏడాదిగా నడుస్తున్న టీవీ సీరియల్ ఇది..

- ఈడీ నోటీసులపై కవిత ఘాటు స్పందన
- ఇదంతా ఎన్నికల స్టంట్.. మేము లైట్ తీసుకున్నాం



**నిజామాబాద్, విశాల భారతి:** లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితకు మరోసారి ఈడీ నోటీసులిచ్చిన నేపథ్యంలో కవిత దీనిపై ఘాటుగా స్పందించారు. నిజామాబాద్‌లోని ఆమె క్యాంపు కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ ఇష్యూపై స్పందించారు. ఈడీ ఈ కేసులో నోటీసులివ్వడాన్ని పెద్దగా సీరియస్‌గా తీసుకోవడం లేదన్న ఆమె.. ఏడాదిగా నడుస్తున్న సీరియస్ ఎపిసోడ్‌గా దీన్ని అభివర్ణించారు. నోటీసులు తనకు అందాయాని ఒప్పుకున్న ఆమె.. ఈ నోటీసుల అంశాన్ని తన లీగల్ టీమ్ చూసుకుంటుందని, రేపు ఈడీ ముందు హాజరుకావాలా అనే విషయాన్ని లీగల్ టీమ్‌తో చర్చించిన తరువాత ఆలోచిస్తానని ఆమె అన్నారు. లిక్కర్ స్కాం, ఈడీ నోటీసులు బీజేపీ ఎన్నికల స్టంట్ అని కవిత కొట్టి పాడేశారు. 'దీన్ని మేమెప్పుడో లైట్‌గా తీసుకున్నాం.. ప్రజలూ లైట్ తీసుకున్నారు.. నాయకులు, కార్యకర్తలు ఎవరూ టెన్షన్ పడాల్సిన పనిలేదు'అని ఆమె వ్యాఖ్యానించారు. బీజేపీకి బీ టీమ్ కాంగ్రెస్ అని , కాంగ్రెస్‌కు బీ టీమ్ బీజేపీ అంటున్నారనే ప్రశ్నకు 'మేమెవ్వరికీ బీ టీమ్ కాదు.. ప్రజలకు మేం 'ఏ'టీమ్.. అంతే..! ఎవరి నోటికొచ్చినట్టు వారు మాట్లాడతారు. మేమేంటో తెలంగాణ ప్రజలకు తెలుసు. ఎన్నికలు రాగానే ఇలాంటి గేమ్స్, డ్రామాలు ఆటడం బీజేపికి ఇది కొత్త కాదు.. అది అందరికీ తెలిసిన విషయమే' అని ఆమె సమాధానమిచ్చారు. కాగా దీనిపై ఇటు కాంగ్రెస్, అటు బీజేపీలు కవితపై విరుచుకుపడ్డాయి.

## ప్రాణాల పట్ల నిర్లక్ష్యం వద్దు, పోతే ప్రాణం తిరిగిరాదు---

- ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చినట్టే, హెల్మెట్లు కూడా ఇస్తా
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం యువతీ, యువకుల కోసం సదుద్దేశంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అందజేస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గురువారం ఏర్గట్ల మండలంకు సంబంధించిన యువతి, యువకులకు (సుమారు 750 మందికి) నెరేళ్ల ఫంక్షన్ హాల్ లో లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. లైసెన్సులు లేకుండా యువత చాలా చోట్ల పోలీసు చెకింగ్ లో దొరుకుతున్నరని, పోలీసు వారిని తప్పించుకునే క్రమంలో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు తన దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు. ఎంతో ఆలోచించే ఈ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. దీంతో 12వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో తలకు గాయాలు వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చినట్టే బాల్కొండ నియోజకవర్గ యువత శ్రేయస్సు దృష్ట్యా ఉచితంగా హెల్మెట్లు కూడా ఇస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టియే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు, యువతి, యువకులు పాల్గొన్నారు



## ఘనంగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి బర్త్‌డే వేడుకలు

**అడ్డగూడూరు, విశాల భారతి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత, పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి బర్త్‌డే వేడుకలు అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పటాకులు కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అదే విధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలుపు ఖాయమని అన్నారు. వైఎస్సార్టీపీ తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి ఊడుగు మల్లేశ్‌కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ రాచకొండ రమేష్, టౌన్ అధ్యక్షుడు పూలపెల్లి సోమిరెడ్డి, సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, గూడెపు పాండు ,బొమ్మగాని లక్ష్మయ్య, గూడెపు నాగరాజు, బైరెడ్డి సందీప్ రెడ్డి, రొడ్డ మల్లేష్, వెంకట్ రెడ్డి, బండి మధు ,సర్పంచ్ లు నారగోని అంజయ్య గౌడ్ ,చిప్పలపెల్లి బాలు ,నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓడినా మిమ్మల్ని వీడలేదు

- మీరంతా కుటుంబ సభ్యులు..
- పసుపు బోర్డు పేరు చెప్పి గెలిచిన అర్వింద్ ఏనాడైనా మీ పల్లెలకు వచ్చిండా
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**నిజామాబాద్, విశాల భారతి:** కల్వకుంట్ల కవితను అబద్దాల అర్వింద్ మాటలు విని ఓడగొట్టుకున్నారని, ఆమె ఓడినా ప్రజలను వీడలేదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆమెకు ఇందూరు సొంతిల్లులాంటిదని, ఇక్కడి ప్రజలంతా కుటుంబ సభ్యులేనని అందుకే ఆమె నాయకురాలిగా మీ అందరి బాగోగులు చూసుకుంటూ మీ మధ్యే తిరుతున్నారని ఆయన అన్నారు. పసుపుబోర్డు పేరు చెప్పి గెలిచిన అర్వింద్ ఏనాడైనా మీ పల్లెలకు వచ్చాడా..? మీ బాధలు విన్నాడా..? ఏమైనా సమస్యలు తీర్చాడా..? అని ప్రశ్నించారు. గురువారం ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ కవిత, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తాలతో కలిసి ఆమె చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలత మంత్రి డిచ్‌పల్లిలో ఫిష్ మార్కెట్ కోసం రూ.50 లక్షలతో నిర్మించే భవనానికి శంఖుస్తాపన చేశారు. అనంతరం న్యాల్‌కల్ గ్రామ చెరువులో చేప పిల్లల విడుదలను చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో రూ. 2 కోట్లతో ఫిష్‌మార్కెట్ కోసం శంఖుస్థాపన చేశారు మంత్రి తలసాని. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కులవృత్తులకు సీఎం కేసీఆర్ ఇతోధికంగా మేలు చేస్తున్నారని, పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ గంగపుత్ర యువత సొసైటీలో మెంబర్‌గా చేరాలని, సొసైటీల సంఖ్యపెంచాలన్నారు.

**జిల్లాకు పెద్దన్న, లక్ష్మీపుత్రుడు గోవన్న**

నిజామాబాద్ జిల్లాకు బాజిరెడ్డి గోవర్ధన్ పెద్దన్న లాంటి వాడని, లక్ష్మీపుత్రుడని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. ఆర్టీసీ చైర్మన్‌గా ఆయన ఉన్న హయాంలోనే 43వేల మంది ఆర్టీసీకార్మికులు ఉద్యోగులుగా మారారని, ఈ బిల్లుకు గవర్నర్ కూడా ఆమోదముద్ర వేసిందన్నారు. 4.50 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా ఈ యేడాది చేప పిల్లల పెంపకం జరుగుతున్నదని అన్నారు.

**కాంగ్రెస్, బీజేపీ ఓట్ల బిచ్చగాళ్లతో జాగ్రత్త**

ఎన్నికలు రాగానే బిచ్చగాళ్ల మాదిరిగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలను మభ్యపెట్టేందుకు వచ్చి ఏవేవో అబద్దపు హామీలిస్తారని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఈ ఓట్ల బిచ్చగాళ్లతో ప్రజలు అప్రమత్త గా ఉండాలని, ఎల్లవేళలా ప్రజలందరి శ్రేయస్సు కోరే కేసీఆర్‌ను కడుపులో పెట్టి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.



## ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికుల సమ్మె

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు మున్సిపాలిటీలోకార్మికులు, సిబ్బందికి రెగ్యులర్ చేసి వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గురువారంఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, కమిషనర్ శ్యాం సుందర్ లకు సమ్మెకు సంబంధించిన నోటీసులను అందజేశారు. పలువురు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను, వీఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించిందని అన్నారు. తమను ఎన్నికల విధులను, ఇతరత్రా పనులను వాడుకొని తమను మాత్రం పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ స్థాయి నుంచి కంప్యూటర్ ఆపరేటర్లు, స్వీపర్లు, కామటీలు, ఎలక్ట్రీషియన్లు పంప్ ఆపరేటర్లు, పారిశుద్ధ్య సూపర్వైజర్లు పనిచేయడం జరుగుతుందన్నారు. జీవో 14 ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుందని. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మా సమస్యలను పట్టించుకోని మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విజయభేరీ మోగిద్దాం సభను విజయవంతం చేద్దాం

**ఆమనగల్లు, విశాల భారతి:** విజయభేరీ మోగించి సభను విజయవంతం చేసి సోనియమ్మ రుణం తీర్చుకుందామని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17, ఆదివారం జరగబోయే తుక్కుగూడ విజయభేరి సభలో కల్వకుర్తి నియోజక వర్గం నుంచి భారీగా తరలిరావాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుంది అని అన్నారు . రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కు మనం అండగా ఉండాలి అని, రైతన్నాలకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి పేదవారికి 5 లక్షల రూపాయలు ఇస్తామని అన్నారు . నిరుద్యోగులకు ఏకకాలంలో ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు 4 వేల భృతిని అందిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు చేగురి వెంకటేష్, జహంగీర్ బాబా, లక్ష్మయ్య, రామచందర్ నాయక్, మల్లేశ్ గౌడ్, యాదయ్య గౌడ్, సత్యం యాదవ్, మంకీ శ్రీను, బోసు రవి, భాను కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, టిల్లు రమేష్, ,తదితరులు ఉన్నారు .

## సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడిపై అవిశ్వాసం

**సైదాపూర్, విశాల భారతి:** గురువారం మండలము నందు అందుబాటులో ఉన్న సర్పంచులు అత్యవసరముగా సమావేశము నిర్వహించి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చంద శ్రీనివాస్ మండలంలోని సర్పంచులకు అనుకూలంగా లేకపోవడంతో అతనిపై అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుండి తొలగించారు. ఈ మేరకు నూతన సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షునిగా కొండ గణేష్ వెంకేపల్లి సర్పంచ్ ని సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈరోజు నుండి మా సైదాపూర్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా కొండ గణేష్ కొనసాగుతారని సర్పంచులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త రాజిరెడ్డి, గాజర్ల సదానందం, ఏనుగుల ఐలయ్య, ఆవునూరి పాపయ్య, బత్తుల కొమురయ్య, బొడిగ పద్మజ కొమురయ్య, కందుల విజయ నారాయణ రెడ్డి, అబిడి పద్మ రవీందర్ రెడ్డి, చింత లత కుమారస్వామి, మిడిదొడ్డి సరిత రమేష్, చిట్టి ప్రత్యూష, రేగుల సుమలత అశోక్, తొంట కాంతమ్మ, శిరీష సంపత్ రెడ్డి, గుండేటి సునీత రాణి జయకృష్ణ, పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొండ గణేష్ మాట్లాడుతూ తనకు మద్దతు తెలిపి సహకరించిన సర్పంచ్ ల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.





## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలి

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ పట్టణములోని రెండవ వార్డులో గురువారం ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదేశానుసారం మున్సిపల్ కౌన్సిలర్ సంగీత ఖాందేష్ పర్యవేక్షణలో ఉచిత ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెండవ వార్డు కౌన్సిలర్, బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షురాలు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబెర్ సంగీతా ఖాందేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని, ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు షాహిద్, బిఆర్ఎస్ పట్టణ యువజన శాఖా అధ్యక్షులు పృత్విరాజ్, జాగృతి కన్వినర్ మక్కల సాయినాథ్, నాయకులు, మమత సమాఖ్య అధ్యక్షురాలు గోదావరి, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### అంగన్ వాడీ ఉద్యోగుల సమ్మెకు

## పిసిసి ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్ మద్దతు

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ మున్సిపల్ RDO ముందు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి తమ డిమాండ్లను పరిష్కరించాలని.. రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు నేడు పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్ వాడీ ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లు ఏవైతే ఉన్నాయో వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అలాగే పెన్షన్ ,ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు చెల్లించాలని అన్నారు. అదేవిధంగా వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వారి న్యాయబద్ధమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. నిరవధిక సమ్మె కొనసాగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సమ్మె ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నేత సాగర్ షెట్కార్, సిఐటియు నాయకులు చిరంజీవి, సీపీఎం జిల్లా కార్యదర్శి మాణిక్యం, తాహిర్ అలీ, సాయిలు పటేల్, శివ కుమార్, చందర్ నాయక్, మనీష్ పటేల్, సుభాష్ పటేల్ మాజీ సర్పంచ్ నారాయణ బోరంచ, ఉపసర్పంచ్ గంగాయ్యస్వామి, pacs డైరెక్టర్ బస్వారాజ్, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రతిభ చూపిన పోస్ట్ మాస్టర్ కు సన్మానం

**బాల్కొండ, విశాలభారతి:**తెలంగాణ సర్కిల్ తపాలా శాఖ ద్వారా ఖాతాల ఓపెనింగ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భారతదేశంలో ప్రథమ స్థానంలో నిలిచిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎస్కె అప్సర్ ను భీమ్‌గల్ పోస్టల్ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. అప్సర్ భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్. దేశంలోనే ఎక్కువ మొత్తంలో పొదుపు ఖాతాలను ఓపెన్ చేయించారు. ఈ మేరకు పోస్టల్ సిబ్బంది కార్యాలయంలో అప్సర్ ను సన్మానం చేసి పూలమాల శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీపీఎమ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో భాగంగా పోస్టల్ డెలివరీ, నగదు బదిలీ, కొత్త ఖాతాల ఓపెనింగ్, ఇన్సూరెన్స్ తో పాటు తపాలా శాఖ ద్వారా అందజేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎమ్ మదన్ లాల్, పోస్ట్ మెన్ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



## వినాయక నవరాత్రులకు డీజేకి అనుమతి లేదు

**బెల్లంపల్లి, విశాల భారతి:**రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి, డిఐజి ఆదేశాల మేరకు బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవన్లో వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి బెల్లంపల్లి పంతాటి సదయ్య మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు అనగానే పక్షం రోజులు ముందు నుండే పండగ వాతావరణం నెలకొంటుంది. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అంతా కలిసికట్టుగా జరుపుకునే ఈ పండుగ అందరిలో కొత్త ఉత్సాహం నింపుతుంది. అటువంటి ఈ పండుగలో చిన్న చిన్న జాగ్రత్తలు పాటించని కారణంగా ప్రతి ఏటా ఏదో ఒకచోట ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అప్రమత్తంగా ఉండడమే శ్రీరామరక్ష అనే ఉద్దేశంతో గణేష్ మండప నిర్వాహకులకు బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ వారు సూచనలు చేశారు. మట్టితో తయారుచేసిన విగ్రహాలను పూజించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి అని అన్నారు. విగ్రహం సైజు, బరువు, ఉత్సవం ఎన్ని రోజులు నిర్వహిస్తారు, నిమజ్జనం తేదీ, కమిటీ సభ్యుల వివరాలను ముందుగానే పోలీసువారికి తెలియజేయాలి అని అన్నారు. వినాయక మండప ఏర్పాటు విషయంలో గ్రామపంచాయతీ లేదా మున్సిపాలిటీ పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ ఇన్స్పెక్టర్ శంకరయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ రాజకుమార్ గౌడ్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సైలు ప్రవీణ్ కుమార్, నరేష్, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# మూడోసారి ఆర్మూరు గడ్డపై గెలుపు నాదే

- ఆర్మూరు ప్రజలకు జీవితాంతం సేవ చేస్తా
- ఎమ్మెల్యే జీవన్ రెడ్డి
- గులాబీ గూటికి నిత్యం వలసల వరద



**ఆర్మూర్, విశాల భారతి:**బీఆర్ఎస్ అంటే ప్రజలకు భరోసా అని.. కాంగ్రెస్, బీజేపీలొస్తే మళ్లీ అరిగోస తప్పదని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో వివిధ వర్గాలకు చెందిన ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు పడుతోందని అన్నారు. గులాబీ పార్టీలో చేరేందుకు ఆయా వర్గాల వారు పోటెత్తుతున్నారు. గులాబీ కండువా కప్పుకున్న వారిలో టైసిన్ అహ్మద్, మహమ్మద్ మొయిన్ ఖాద్రి, ఎం ఏ నయీమ్ (టెక్ మసీదు మాజీ సదర్), జకీర్ తదితరులు ఉన్నారు. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ రోడ్ నెం.12లో గల మినిస్టర్ క్వార్టర్స్ లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమక్షంలో వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి జీవన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సమాజమంతా, సీఎం కేసీఆర్ వైపే ఉన్నట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ విజయానికి బాటలు అని ఆయన చెప్పారు. తెలంగాణ పథకాలు దేశానికే దిక్సూచి అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ తొమ్మిదేళ్లలో మైనార్టీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం రూ.8,581 కోట్లను ఖర్చు చేసి అనేక పథకాలు అమలు చేస్తోంది. పోయిన రంజాన్ పండుగ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 815 మసీదు మేనేజింగ్ కమిటీలకు ఒక్కో కమిటీకి 500 చొప్పున గిఫ్ట్ ప్యాకెట్లను సరఫరా చేస్తోంది. ముస్లిం మైనారిటీ ఆడపిల్లల కోసం ఇచ్చే షాదీ ముబారక్ ద్వారా 2,32,713 మంది పెళ్లిళ్లకు 2022 డిసెంబరు నాటికి రూ.1,903 కోట్లను ఖర్చు చేసింది. ఇక మైనారిటీ విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 408 గురుకుల విద్యాసంస్థలను నెలకొల్పింది. ముఖ్యమంత్రి విదేశీ విద్య స్కాలర్‌షిప్ పథకం కింద విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే అర్హులైన మైనారిటీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షల గ్రాంటును అందిస్తోంది. ఇందులో భాగంగా 2022 డిసెంబరు నాటికి 2,701 మందికి రూ.435 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. దేశంలో మైనారిటీలుగా గుర్తింపు పొందిన ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం భరోసానిస్తూ వారి సంప్రదాయాలను, విశ్వాసాలను గౌరవిస్తూ రంజాన్ పండగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ ఎస్ ను మూడోసారి గెలిపిస్తాయన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు



## ఆపదలో ఉన్నాం ఆదుకోండి

- మెరుగైన వైద్యం కోసం చేయూతనివ్వండి

**విశాల భారతి:**ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట మండలం బాద్గుణ గ్రామానికి చెందిన లక్ష్మిప్రియ, (ధర్మయ్య భార్య) కొన్ని రోజుల నుండి ఊపిరితిత్తులకు సంబంధించిన ఇన్ఫ్లుఎంజాతో బాధపడుతుంది. లంగ్స్‌కు సంబంధించిన వ్యాధి వలన హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. ప్రతిరోజు లక్ష నుండి రెండు లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలపడంతో ఏమి చేయాలో తోచక నిస్సాయ స్థితిలో ఉన్నారు. ధర్మయ్య మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. పిల్లలిద్దరికీ నిమోనియా వచ్చి కోలుకున్న తర్వాత నాలుగు రోజుల క్రితమే డిశ్చార్జ్ అయ్యారు. మెరుగైన చికిత్స కోసం దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని ఆ పేద కుటుంబం వేడుకుంటుంది.



## ప్రజలను నమ్మించి మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

- సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గం ఇంచార్జి రేగుంట చంద్రశేఖర్

**బెల్లంపల్లి, విశాలభారతి:**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నమ్మి రెండుసార్లు అవకాశం ఇచ్చినందుకు ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బెల్లంపల్లి సీపీఐ నియోజకవర్గం ఇన్చార్జి రేగుంట చంద్రశేఖర్ అన్నారు. బెల్లంపల్లిలో నూతనంగా ప్రారంభమైన ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే ఈ తొమ్మిది సంవత్సర కాలంలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రజలకు కనీసం నీళ్ళు సాగించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గుండా మల్లేష్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి పైప్లైన్ పనులు జరిగాయని రాష్ట్రం మొత్తం గోదావరి ఎల్లంపల్లి ప్రాజెక్టు నీరు వెళుతున్నాయి కానీ ఈ బెల్లంపల్లి వర్గానికి ఎందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .



## ఘనంగా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ పట్టణంలోని PKR నివాసంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సోదరుడు పట్లోల సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు దారం శంకర్, సెట్ వివేకానంద, హనుమాన్లు, సద్దాం, శంకర్, బి.రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల క్రీడోత్సవాల ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న మంత్రి వేముల



**బాల్కొండ, విశాల భారతి:**బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో ఉమ్మడి బాల్కొండ, మెండోరా, ముప్కాల్ మండలాల అంతర పాఠశాల క్రీడోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ విద్యార్థుల పరేడ్, గౌరవ వందనం ఇక్కడ ఉన్న వారిని మంత్ర ముగ్ధులను చేసిందని అన్నారు. తాను నిజామాబాద్ లో జెండా పండుగకు పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన దానికంటే ఇవాళ విద్యార్థుల గౌరవ వందనంతో రెట్టింపు సంతోషం కలిగిందన్నారు. ఉమ్మడి బాల్కొండ పాఠశాలల క్రీడాప్రారంభోత్సవ వేడుకకు హాజరు అవ్వడం తాను 10వ తరగతి చదివినప్పటి రోజులు గుర్తు చేస్తున్నాయన్నారు.



ఇదే వేదిక మీద తాను సంవత్సరం పాటు ప్రతిజ్ఞ చెప్పానని నాటి జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. చంద్రయాన్, నృత్యం, ఇతర కళా నైపుణ్యంతో వేడుక కన్నుల పండువగా ఉందన్నారు. విద్యార్థులకు ఇంత చక్కటి ట్రైనింగ్ ఇచ్చిన పి.ఈ.టిలకు, ఉపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్యంకు మంత్రి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసి ఉపాధ్యాయులను సన్మానించారు.



## భట్టుపల్లి హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో రక్తదానం

**కాగజ్ నగర్, విశాల భారతి:**రెబ్బేనా మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన 6 నెలల గర్భిణీ మహిళకు రోడ్డు ప్రమాదం జరగడం వల్ల రక్తం అత్యవసరం అని తెలియచేయాగానే దాతలు సమయానికి వచ్చి రక్త దానం అందించారు. ఈ మేరకు అభిలాశ్ కి హెల్పింగ్ హాండ్స్ బృందం తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, మద్దెల సురేష్, హరీష్, అభినష్, తదితరులు పాల్గొన్నారు.



## దుంద్ర కుమారస్వామిని పరామర్శించిన బీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర సువర్ణ

**బెల్లంపల్లి, విశాలభారతి:**మందమరి గెస్ట్ హౌస్ నందు జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామిని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర సువర్ణ కలిసి పరామర్శించారు. వారి సోదరుని మరణ వార్త తెలిసిన వెంటనే హుటాహుటిన తనను పరామర్శించేందుకు వెళ్ళారు.



## రైతులకు పొలాల అమావాస్య శుభాకాంక్షలు తెలిపిన సంగప్ప

**నారాయణఖేడ్, విశాల భారతి:**రైతులు ఎంతో భక్తి ప్రపత్తులతో జరుపుకునే పొలాల అమావాస్య వేడుకల్లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప పాల్గొన్నారు. నాగిల్ గిద్ద మండలంలోని ఎనక్ పల్లి, కరస్ గుత్తి తండాల్లో పర్యటించిన సంగప్ప పాడి పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు పుష్కలంగా పండి, రైతులు సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, సీనియర్ నాయకులు సాయిరాం, సంజు పాటిల్, దిగంబర్, పట్నం మాణిక్,సతీష్, సాయి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మండల స్థాయి సమావేశం నిర్వహించిన అధికారులు

**ఆర్మూర్, విశాల భారతి:**సీజన్ వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గురువారం నందిపేట్ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించి మురికి కాలువలు, గుంతలలో నీరు నిల్వ లేకుండా చూడడం, త్రాగునీరు పైపుల లీకేజీలను సరి చేయడం, లోతట్టు ప్రాంతంలో నీరు నిలవ కాకుండా చూడడంలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కార్యదర్శులకు సూచించారు. ప్రస్తుతం అధిక వర్షాల వలన సీజన్ వ్యాధులు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నందిపేట్ మండలంలో ఇటీవల డెంగ్యూ వ్యాధులు వెలుగు చూశాయి అని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీవో నాగవర్ధన్, ఎంపిఓ కిరణ్, డాక్టర్. సృజన డొంకేశ్వర్, వైద్యాధికారి సుజారిత, సిహెచ్ ఓ దేవానంద్, సూపర్వైజర్ భాస్కర్, విజయ, ప్రమీల, సురేందర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# 'ఉస్తాద్ భగత్ సింగ్'
## హైదరాబాద్‌లో నాన్ స్టాప్ షెడ్యూల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ ల సక్సెస్ ఫుల్ కాంబినేషన్ లో రాబోతున్న మోస్ట్ ఎవెయిటింగ్ అండ్ క్రేజీ ప్రాజెక్ట్ 'ఉస్తాద్ భగత్ సింగ్' హైదరాబాద్ లో నాన్ స్టాప్ పవర్ ప్యాక్డ్ షెడ్యూల్ తో సాగుతోంది. మేకర్స్ రెండు వర్కింగ్ స్టిల్స్‌ను విడుదల చేయడం ద్వారా డబుల్ ట్రీట్ ని అందించారు. ఈ పోస్టర్లలో పవన్ కళ్యాణ్ ఖాకీ డ్రెస్ లో బ్లాక్ షేడ్స్ తో మ్యాచో గా కనిపిస్తున్నారు. ఒక పోస్టర్‌లో దర్శకుడు హరీష్ శంకర్‌తో సీరియస్‌గా మాట్లాడుతున్నట్లు కనిపిస్తుండగా, మరొక పిక్చర్ లో సెట్‌లో ఫెరోషియస్ గా నడుచుకుంటూ వస్తున్నట్లు కనిపించారు. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది.




## 16న 'హాయ్ నాన్న' మ్యూజికల్ ప్రమోషన్స్

నేచురల్ స్టార్ నాని పాన్ ఇండియా చిత్రం 'హాయ్ నాన్నా' మ్యూజికల్ ప్రమోషన్స్ గ్రాండ్ గా ప్రారంభం కానున్నాయి. ఈరోజు ఈ సినిమాలోని మొదటి పాట సమయమా విడుదల చేసే తేదీని మేకర్స్ అనౌన్స్ చేశారు. సమయమా పాట సెప్టెంబర్ 16న విడుదల కానుంది. పోస్టర్ లో నాని చిరునవ్వుతో తన చేతులను విప్పి అనందంగా కనిపిస్తున్నారు. పోస్టర్ సూచించినట్లుగా, సమయమా పాట అందమైన, మ్యూజికల్ మెలోడీ. నూతన దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానిన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి (CVM), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు. మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా ఈ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో కీలక పాత్రలో కనిపించనుంది. గ్లింప్స్ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. ఇటీవలి నాని సినిమాల మాదిరిగానే 'హాయ్ నాన్న' చార్ట్‌బస్టర్ ఆల్బమ్ గా వుంటుంది.

## మరింత గ్లామర్‌గా నేహా శెట్టి

పూరి మూవీ మెహబూబా తో టాలీవుడ్ లో హీరోయిన్ గా అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నేహా శెట్టి. తెలుగు లో ఈ అమ్మడు చేసిన సినిమాలు తక్కువే అయినా కూడా మంచి గుర్తింపును దక్కించుకుంది. మెహబూబా మరియు గల్లీ రౌడీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచినా కూడా నేహా శెట్టి కి డీజే టిల్లు సినిమాలో నటించే ఛాన్స్ దక్కి మంచి విజయాన్ని దక్కించుకుంది. డీజే టిల్లు తర్వాత రాధిక గా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. నేహా శెట్టి కెరీర్ డీజే టిల్లుకు ముందు, తర్వాత అన్నట్టుగా దూసుకు పోతుంది. బెదురులంక సినిమా తో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు మరో వైపు రూల్స్ రంజన్ సినిమా తో బాక్సాఫీస్ వద్ద ఎటాక్ చేసేందుకు రెడీగా ఉంది. తన ప్రతి సినిమాలో కూడా క్యూట్ అండ్ హాట్ లుక్ లో అందాలు ఆరబోస్తూ కవ్విస్తూనే ఉంది. రాధిక అలియాస్ నేహా శెట్టి ని ప్రేక్షకులు ఎక్కువగా చీర కట్టు లో చూసేందుకు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. ఆమె కూడా తన హాట్ ఫోటో షూట్స్ ను కూడా చీర కట్టులోనే చేస్తుంది. చీర కట్టులో మరోసారి తన హాట్ లుక్స్ తో నేహా కుర్రకారుకు పిచ్చెక్కిస్తోంది. ఈసారి చీర కట్టులో సైడ్ యాంగిల్ చూపించి అదుర్స్ అనిపించుకుంటుంది. నడుము అందం చూపిస్తూ, ఎద అందాలను చూపిస్తూ ముక్కు పుడక అందం ను చూపిస్తూ మతి పోగొడుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముక్కు పుడక తో నేహా శెట్టి ని చూస్తే చూపు తిప్పకోలేక పోతున్నాం అని, అంతే కాకుండా ఈ యాంగిల్ లో నడుము అందాన్ని ఎక్స్ పోజ్ చేస్తే ఎంతటి వారైనా కూడా ఫిదా అవ్వాల్సిందే. రూల్స్ రంజన్ సినిమా తో పాటు గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు స్టార్ హీరోల సినిమాల్లో కూడా వాంటెడ్ హీరోయిన్ గా మారే అవకాశాలు లేకపోలేదు. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి నటన ప్రతిభ ఈ అమ్మడి సొంతం. అందుకే ముందు ముందు స్టార్ హీరోయిన్స్ కి పోటీ అన్నట్లుగా నిలిచే అవకాశాలు ఉన్నాయి.



## 'చంద్రముఖి 2' నుంచి 'తొరి బొరి' సాంగ్


స్టార్ కొరియోగ్రాఫర్, యాక్టర్, ప్రొడ్యూసర్, డైరెక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ మూవీ 'చంద్రముఖి 2'. అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న ఈ చిత్రాన్ని సీనియర్ డైరెక్టర్ పి.వాసు తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా మూవీగా సెప్టెంబర్ 28న విడుదలవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో 'చంద్రముఖి 2' చిత్రాన్ని రాధాకృష్ణ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ ఉప్పుటూరి, వెంకట రత్నం శాఖమూరి రిలీజ్ చేస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన 'చంద్రముఖి 2' ట్రైలర్ సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ రేంజ్‌కి తీసుకెళ్లింది. ఓ వైపు హారర్, మరో వైపు కామెడీ ఎలిమెంట్స్‌తో చంద్రముఖి 2 అలరించనుందని ట్రైలర్‌లో స్పష్టమైంది. చంద్రముఖిగా కంగనా రనౌత్ మెప్పించనుండగా.. ఓ వైపు స్టైలిష్ లుక్, మరోవైపు వేట్టయ రాజాగా రాఘవ లారెన్స్ అలరించబోతున్నారు. వడివేలు తనదైన కామెడీతో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నట్టుగా అర్థమైంది.

## అక్టోబర్ 6న '800' విడుదల




లెజెండరీ క్రికెటర్, టెస్ట్ క్రికెట్ చరిత్రలో 800 వికెట్లు తీసిన ఏకైక బౌలర్, శ్రీలంకన్ ఆఫ్ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ జీవితం ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ '800'. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహించారు. మురళీధరన్ పాత్రలో 'స్లమ్‌డాగ్ మిలియనీర్' ఫేమ్ మధుర్ మిట్టల్, మదిమలర్ పాత్రలో మహిమా నంబియార్ నటించారు. మూవీ ట్రైన్ మోషన్ పిక్చర్స్ పతాకంపై వివేక్ రంగాచారి నిర్మించారు. ఈ సినిమా ఆలిండియా థియేట్రికల్ హక్కులను ప్రముఖ నిర్మాత, శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. వచ్చే నెల 6న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు ఆయన వెల్లడించారు. శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ''అక్టోబర్ 6న ప్రపంచవ్యాప్తంగా తమిళ, తెలుగు, హిందీ భాషల్లో '800' విడుదల చేస్తున్నాం. ఇటీవల క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమంలో విడుదల చేసిన ట్రైలర్ అద్భుతమైన స్పందన అందుకుంది. క్రికెట్ ప్రేమికులతో పాటు ప్రేక్షకులు అందరినీ ఆకట్టుకునే హ్యూమన్ ఎమోషన్స్ ఉన్న చిత్రమిది'' అని చెప్పారు. ముత్తయ్య మురళీధరన్ మాట్లాడుతూ ''నా బయోపిక్ తీస్తానని శ్రీపతి వచ్చినప్పుడు నాకు ఇష్టం లేదు. అతను పట్టు వీడలేదు. శ్రీలంక వచ్చాడు. రెండు సంవత్సరాలు స్క్రిప్ట్ వర్క్ చేశాడు. ప్రజలంతా సినిమా చూస్తారని ఆశిస్తున్నా. సినిమా విడుదల చేస్తున్న శ్రీదేవి మూవీస్ శివలెంక కృష్ణప్రసాద్ గారికి థాంక్స్'' అని చెప్పారు.

## సెప్టెంబర్ 19న 'డెవిల్'నుంచి 'మాయే చేసే..'సాంగ్ విడుదల



వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్. ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ స్పై థ్రిల్లర్ 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' ట్యాగ్ లైన్. టైటిల్ వింటుంటేనే కథానాయకుడు సినిమాలో విలన్స్‌ను ఏ రేంజ్‌లో ఓ ఆటాడుకుంటాడనే విషయం స్పష్టమవుతుంది. యాక్టర్‌గా నందమూరి కళ్యాణ్ రామ్‌లోని ఓ కొత్త కోణాన్ని ఎలివేట్ చేయనుందనే విషయం స్పష్టమవుతుంది. రీసెంట్‌గా విడుదలైన 'డెవిల్' టీజర్‌తో ఈ సినిమాపై అప్పటికే ఉన్న అంచనాలు మరింతగా పెరిగాయి. నవంబర్ 24న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'మాయే చేసే..' అనే పాటను సెప్టెంబర్ 19న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలియజేశారు. ఐకాన్ మ్యూజిక్ నుంచి ఈ సినిమా పాటలను విడుదల చేస్తున్నారు. అభిషేక్ నామా 'డెవిల్' మూవీని డైరెక్ట్ చేస్తూ నిర్మించారు. సినిమా కోసం అందరూ ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారో తెలుసు. ఈ చిత్రంలోని పాటలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తుంది. అందులో నుంచి 'మాయే చేసే..' పాటను సెప్టెంబర్ 19న విడుదల చేస్తున్నాం. ఇది ప్రారంభం మాత్రమేనని, ప్రేక్షకులకు ఈ మూవీ మంచి మ్యూజికల్ జర్నీని మరుపురాని అనుభూతినిస్తుందని మేకర్స్ తెలిపారు. ప్రముఖ సింగర్ సిద్ శ్రీరామ్ పాడిన ఈ పాటకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతాన్ని అందించారు. సత్య ఆర్.వి పాటను రాశారు.



## 22న తంతిరం



కొంత కాలంలో చిన్న సినిమా పెద్ద సినిమా అని లేకుండా కంటెంట్ ఉంటే చాలు కలకలం సృష్టిస్తున్నాయి ఈ క్రమంలోనే రూపొందించిన సినిమానే తంతిరం. తాజాగా ఈ సినిమానీ ట్రైలర్ విడుదలైంది. దీనికి అద్భుతమైన స్పందన వస్తోంది.ఈ తంతిరం హర్రర్ అంశాలతో కూడిన కుటుంబ కథ చిత్రంగా, భార్య భర్తల మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా అనేది ఒక అందమైన ప్రేమకథతో తెరకెక్కిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తిస్తూ రక్తి కట్టిస్తుంది. థ్రిల్లింగ్ కాన్సెప్టుతో నవతరం నటీనటులతో తీసిన సినిమా కంటెంట్ మాత్రమే నమ్మిన ప్రొడ్యూసర్ సినిమా కోసం ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా సినిమా బండి బ్యానర్ పైన ఈ ఈ సినిమా నీ తెరకెక్కించారు ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఈ సినిమా కోసం చలా కష్ట పడ్డాను థియేటర్లో మీరు త్రిల్ అవుతారు ఈ సందర్భంగా ప్రియాంక శర్మ మాట్లాడుతూ నా లైఫ్ లో చలా పెద్ద మూవీ అవుతుంది మిమ్మలి అందరినీ ఈ సినిమా భయపెడుతుంది. ఈ సందర్భంగా శ్రీకాంత్ గుర్రం మాట్లాడుతూ సినిమా చలా తక్కువ రోజుల్లో చలా బాగా తీశాము ఈ సినిమా ప్రతి ఒక్కరికీ గుర్తుండిపోతుంది. ఈ సందర్భంగా పొడ్యుసర్ శ్రీకాంత్ కంద్రగుల మాట్లాడుతూ సినిమా కోసం ఎక్కడా బడ్జెట్ తగ్గకుండా చేశాము హీరో శ్రీకాంత్ పేరు అందరికి వినిపించే పేరు అవుతుంది.నేను చలా మూవీ ఓవర్సీస్ రిలీజ్ చేశాను.ఈ మూవీ పాన్ ఇండియా మూవీ.ఈ నెల 22న థియేటర్ లోకి వస్తుంది చూసి హిట్ చేస్తారు అని అనుకుంటున్న.అని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.